విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :90 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | గురువారం 20 ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




జెన్ జీపై మోదీ సర్కార్

## ఫోకస్

- ప్రతి రోజూ ఓ యూనివర్సిటీకి ఒక కేంద్ర మంత్రి!
- నీట్ పేపర్ లీక్ నిరసనల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం
- వన్ డే వన్ యూనివర్సిటీ పేరుతో సరికొత్త మాస్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌కు ప్లాన్
- యువత సవాళ్లు, ఆకాంక్షల్ని నేరుగా తెలుసుకోనున్న మోదీ ప్రభుత్వం



## మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది

- విద్యార్థుల భవిష్యత్తును మోదీ సర్కార్ నాశనం చేసింది
- యువత కోసం కొత్త రోడ్‌మ్యాప్ కావాలి
- మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు

వైఎస్సార్సీపీ హయాంలో గ్రూప్-1 నిర్వహణ

# అతిపెద్ద స్కామ్



- డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారు: చంద్రబాబు
- గ్రూప్-1 నియామకాల్లో భయంకరమైన అక్రమాలు జరిగాయి
- అభ్యర్థుల ప్రతిభ చూసి ఉద్యోగాలు ఇవ్వలేదు
- వైఎస్సార్సీపీ హయాంలో వ్యవస్థలపై నమ్మకం కోల్పోయేలా ప్రవర్తించారు
- గ్రూప్-1 అక్రమాలపై శాసనసభలో ధ్వజమెత్తిన చంద్రబాబు
- ఎవాల్యుయేషన్ చేసిన 66 మంది అనర్హులే

**అమరావతి**

వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో అడుగడునా అక్రమాలే జరిగాయని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. పేపర్లు దిద్దే బాధ్యతలు ప్రైవేట్ ఏజెన్సీలకు ఇచ్చి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకున్నారని మండిపడ్డారు. తప్పుడు అఫిడవిట్లు సమర్పించి కోర్టునే బురిడీ కొట్టించే యత్నం చేశారని విమర్శించారు. గత హయాంలో జరిగిన గ్రూప్-1 అవకతవకలపై అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అభ్యర్థుల ప్రతిభ చూసి ఉద్యోగాలు ఇవ్వలేదు : "గ్రూప్-1పై నివేదికలు చూస్తే భయంకరమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏపీపీఎస్సీ నియమాలు, నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారు. పేపర్లు దిద్దే బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడమే తప్పు. - మిగతా3లో



## సరుకు రవాణాకు భారీ ఊతం

- రూ.9,450 కోట్లతో 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్
- బంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 410 కి.మీ. మేర అదనపు రైల్వే లైన్లు

త్వరలో 100 పురపాలక సంఘాలకు

# ఎన్నికలు

- బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు
- బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న కూటమి ప్రభుత్వం
- రాష్ట్రంలోని 123 పురపాలక సంఘాలకు గానూ 100 చోట్ల జరగనున్న ఎన్నికలు
- ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ANDHRA PRADESH
సత్యమేవ జయతే

**అమరావతి**

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లను యథాతథంగా అమలు చేయాలని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ౹ా. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పురపాలక శాఖ కమిషనర్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ప్రకారం, రాష్ట్రంలోని మొత్తం 123 పురపాలక సంఘాలకు గానూ 100 చోట్ల త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఐదేళ్ల పదవీకాలం ముగిసిన 87 పురపాలక సంఘాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది నవంబర్ నాటికి పదవీకాలం పూర్తి చేసుకోనున్న మరో 13 చోట్ల ఎన్నికలు జరగనున్నాయి. న్యాయపరమైన సమస్యల కారణంగా 23 పురపాలక సంఘాల్లో ఎన్నికలు సాధ్యపడవని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకుని, వెనుకబడిన తరగతులకు మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు - మిగతా3లో




2027 ఎన్నికలే

## లక్ష్యం

- బ్రాహ్మణులను ఆకట్టుకునే పనిలో మాయావతి!
- 2027 యూపీ ఎన్నికలే లక్ష్యంగా బీఎస్పీ వ్యూహరచన
- గతంలో అధికారం తెచ్చిపెట్టిన దళిత-బ్రాహ్మణ ఫార్ములాపై ఫోకస్
- కీలక నేత సతీశ్ చంద్ర మిశ్రాకు పెరిగిన బాధ్యతలు
- ఇటీవలి ఎన్నికల్లో ఘోర పరాభవం నుంచి కోలుకునే ప్రయత్నం

వెలిగొండ నిర్వాసితుల

## త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదు



- వెలిగొండ నిర్వాసితులకు పరిహారం చెక్ అందజేసిన సీఎం చంద్రబాబు
- రూ.200కోట్ల మేర నిర్వాసితులకు పరిహారం చెల్లించిన సీఎం
- చంద్రబాబు అన్ని సౌకర్యాలు కల్పించారన్న నిర్వాసితులు

**అమరావతి**

వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభానికి కౌంట్‌డౌన్ మొదలైన వేళ నిర్వాసితులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. ఇవాళ మరో రూ.200 కోట్ల పరిహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా నిర్వాసిత కుటుంబాలకు అందజేశారు. ఇప్పటికే ఓటీఎస్ కింద 2557 కుటుంబాలకు - మిగతా3లో



## పీఎం కేర్స్ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేయాలి

- పీఎం కేర్స్ నిధులపై అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు
- ఆ నిధులతో వెయ్యికి పైగా హైటెక్ మోడల్ స్కూళ్లు నిర్మించొచ్చన్న సీజేపీ వ్యవస్థాపకుడు
- కనీస సదుపాయాల కోసం దేశంలోని పిల్లలు ఎదురుచూస్తున్నారు

# వైఎస్సార్సీపీ హయాంలో గ్రూప్-1 నిర్వహణ అతిపెద్ద స్కామ్

-మొదటిపేజీ తరువాయి

ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఆమోదం లేకుండా ఏ పనీ చేయకూడదు. పేపర్లు దిద్దడంలో ప్రతి దశలోనూ నిబంధనలు ఉల్లంఘించారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లు చేయాల్సిన పనిని కార్మికులతో చేయించారు. ఈ మెయిల్, గూగుల్ డ్రైవ్, వాట్సప్‌లో వివరాలు షేర్ చేసుకున్నారు. ఇష్టానుసారంగా పేపర్లు దిద్దే అధికారం వీరికి ఎవరిచ్చారు మార్కులు తగ్గించడం, పెంచడం ఇష్టం వచ్చినట్లు చేశారు. సీఎం ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌కు సెక్రటరీ పోస్టు ఇచ్చారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను కట్టడి చేశారు. అభ్యర్థుల ప్రతిభ చూసి ఉద్యోగాలు ఇవ్వలేదు. వ్యవస్థలపై నమ్మకం కోల్పోయేలా ప్రవర్తించారు" అని సీఎం చంద్రబాబు అసెంబ్లీ వేదికగా ధ్వజమెత్తారు. "తొలుత హైదరాబాద్‌లో, రెండోసారి హాయ్‌లాండ్‌లో పేపర్లు దిద్దించారు. హైదరాబాద్‌లో ఎవాల్యుయేషన్ చేసిన వారిలో 25 మంది అనర్హులు. హాయ్‌లాండ్‌లో ఎవాల్యుయేషన్ చేసిన 66 మందీ అనర్హులే. మాన్యువల్ ఎవాల్యుయేషన్ జరగాలి, డిజిటల్ మూల్యాంకనం వద్దని హైకోర్టు చెప్పింది. భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారు. ఫ్రీలాన్సర్ మహంకాళి రఘురామ్‌ను నియమించారు. 166 మందిలో 50 మంది డిగ్రీ లెక్చరర్లను వినియోగించారు. గ్రూప్-1 జవాబు పత్రాల్లో ఫ్లూయిడ్‌తో తప్పులు దిద్దకూడదు. కానీ 55 చోట్ల తప్పులు సరిచేశారు. 49వేల డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్పులు ప్రింట్ చేశారు. గ్రూప్-1 పరీక్షలు రాసిన లెక్చరర్‌ను కూడా పేపర్లు దిద్దేందుకు పిలిచారు. కోర్టులను పక్కదారి పట్టించేందుకు అధికారులతో తప్పుడు అఫిడవిట్లు వేయించారు. ఖర్చుల కోసం రూ.1.14 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలతో సిట్ ఏర్పాటైంది.

వైఎస్సార్సీపీ హయాంలో గ్రూప్-1 నిర్వహణ అతిపెద్ద స్కామ్. ఇలాంటి తప్పులు చేయాలంటే భయపడేలా శిక్షలు ఉండాలి. ఎవరైనా ప్రతిభకు పట్టం కట్టాలి, పైరవీలకు దూరంగా ఉండాలి. ఇలాంటి తప్పులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాలి. చేసింది సరైనదే అని చెప్పే దమ్ము, ధైర్యం వైఎస్సార్సీపీ నేతలకు ఉందా? ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రతిభావంతులు నష్టపోతారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత మనందరిదీ" అని సీఎం చంద్రబాబు అన్నారు. "వైఎస్సార్సీపీ హయాంలో గ్రూప్-1 నిర్వహణ



అతిపెద్ద స్కామ్. ఇలాంటి తప్పులు చేయాలంటే భయపడేలా శిక్షలు ఉండాలి. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత మనందరిదీ. ఇలాంటి పనులు చేస్తే ప్రతిభావంతులైన పిల్లలు నష్టపోతారు. వ్యవస్థలు సరిగా పనిచేస్తే ఎవరూ తప్పు చేయలేరు. ఎవరైనా ప్రతిభకు పట్టం కట్టాలి, పైరవీలకు దూరంగా ఉండాలి. ఇంతకంటే నేరాలు, ఘోరాలు వేరే ఉంటాయా. ఇలాంటి తప్పులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాలి. మీరు చేసింది సరైందే అని చెప్పే దమ్ము, ధైర్యం ఉందా?

### మామూలుగా అరెస్ట్ చేస్తే సరిపోదు

వ్యక్తుల కంటే వ్యవస్థలు ముఖ్యమన్న చంద్రబాబు ఈ కుంభకోణంలో భాగస్వాములైన వారిని మామూలుగా అరెస్ట్ చేస్తే సరిపోదనీ అభిప్రాయపడ్డారు. 'భవిష్యత్తులో తప్పులు చేయాలంటే భయపడేలా శిక్షలు విధిస్తాం. నాటి ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్?గా వ్యవహరించిన వ్యక్తే ఇంతటి దారుణాలకు పాల్పడ్డారు. వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఏపీపీఎస్సీని ప్రక్షాళన చేస్తాం. తిరిగి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. యువత ప్రతిభను గుర్తించి, వారి భవిష్యత్తుకు అండగా ఉంటాం' అని చంద్రబాబు అన్నారు.

### రాష్ట్రానికి చెందిన విద్యార్థులే ఎక్కువ

టెక్నాలజీలో జాతీయ స్థాయిలోనే ఏపీ పిల్లలు ముందంజలో ఉంటారనీ, ఛీూజూ పరీక్షల కోసం మన రాష్ట్రానికి చెందిన విద్యార్థులే ఎక్కువ మంది ఉన్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓటేయడంతో ఆగకుండా ప్రజా చైతన్యంతో వ్యవహరిస్తున్నారనీ, అధికారం ఇస్తే దోచుకుంటాం, పెత్తనం చేస్తామని అధికారం లేకుంటే రోడ్ల మీద పడి అరాచకం చేస్తామనడం ప్రజాస్వామ్యం కాదన్నారు. అడ్డగోలుగా వ్యవహరించే ఇలాంటి వ్యక్తులను ప్రజా చైతన్యంతో రాజకీయాలకు దూరంగా పెట్టగలం అన్నారు. 2024 ఎన్నికల్లో ఆ ప్రజా చైతన్యాన్నే ఓటర్లు చూపించారు. రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని నేను, పవన్ కల్యాణ్ చెబితే ప్రజలు నమ్మి ఓట్లేశారు, అద్భుతమైన తీర్పు ఇచ్చారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో డబ్బులు ఖర్చు పెట్టే సంస్కృతి పోవాలన్నారు. అప్పుడే ఇలాంటి దరిద్రాలన్నీ పోతాయన్నారు. అప్పుడే ఇలాంటి వారు రాజకీయాల్లోకి దూరంగా ఉంటారనీ చంద్రబాబు అభిప్రాయపడ్డారు.


### స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆవేదన లి

గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అవకతవకలపై శాసనసభలో చర్చ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వడానికి ముందు ఆయన మాట్లాడుతూ, తాను స్పీకర్ స్థానంలో ఉండి కాకుండా ఈ సభలోని ఒక శాసనసభ్యుడిగా తన మనసులోని మాటను చెబుతున్నానని పేర్కొన్నారు. గతంలో గ్రూప్-1 అక్రమాలపై వార్తాపత్రికలు, టీవీల్లో కథనాలు చూసినప్పటికీ వాటి తీవ్రతను ఇంతగా ఊహించలేదని, అయితే ఇప్పుడు సభలో ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూశాక అభ్యర్థులకు ఎంతటి ఘోరమైన అన్యాయం జరిగిందో కళ్లకు కట్టినట్లయిందని స్పష్టం చేశారు. ఇంతటి తీవ్రమైన వ్యవహారంలో ప్రభుత్వం ఏమాత్రం మెతక వైఖరి ప్రదర్శించకూడదని స్పీకర్ తేల్చి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధారణంగా ఎవరినీ నొప్పించని స్వభావం కలవారే అయినప్పటికీ, నిరుద్యోగుల జీవితాలతో ముడిపడిన ఈ వ్యవహారంలో మాత్రం నిందితులపై ఉక్కుపాదం మోపాల్సిందేనని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడాలంటేనే ఎవరైనా భయపడేలా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇకపై ఇలాంటి తప్పుడు పనులు ఎక్కడా పునరావృతం కాకుండా చూడాలని, అందుకు ఇక్కడి నుంచే పటిష్టమైన చర్యలకు శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రిని, సభను కోరారు.

# త్వరలో 100 పురపాలక సంఘాలకు ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

చేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఓటర్ల జాబితా తయారీ, వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారు వంటి చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.




### త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం

రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం మొదలుకానుంది. ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. అందులో భాగంగా నేడు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించింది. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్లతో ముందస్తు సమీక్ష చేశామని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఒక్కో ప్రక్రియ పూర్తి చేసుకుంటూ వెళ్తున్నామని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే సంబంధిత శాఖల కమిషనర్లకు సమాచారం ఇచ్చామని ప్రోటోకాల్ ప్రకారం ఏయే కార్యక్రమాలు చేయాలి అన్న దానిపై సమీక్షించినట్లు పునేఠా తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపినట్లు పునేఠా వివరించారు. ఓటర్ల జాబితా ప్రదర్శన ఆగస్టు 17తో పూర్తైందని చెప్పారు.

### పురపాలక, పంచాయతీరాజ్ శాఖలు గ్రీన్‌సిగ్నల్

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఇప్పటికే 87 పుర, నగరపాలికలతో పాటు 13,341 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర పురపాలక, పంచాయతీరాజ్ శాఖలు స్పష్టం చేశాయి. ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు రెండు శాఖలు వేర్వేరుగా నివేదికలు సమర్పించాయి. డివిజన్లు, వార్డుల పునర్విభజనపై కోర్టులో ఉన్న కేసులు పరిష్కారమైతే 87 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో ఎన్నికల ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పష్టం చేసింది. కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చిన 20 రోజుల్లోనే వంద చోట్లా పునర్విభజన ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించింది.

### మార్చితోనే పాలకవర్గాల పదవీకాలం పూర్తి

2021లో ఎన్నికలు జరిగిన 100 పుర, నగరపాలక సంస్థల్లో 87 చోట్ల ఈ ఏడాది మార్చితోనే పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. మరో 13 చోట్ల నవంబరు 22తో ముగియనుంది. సమీప గ్రామ పంచాయతీలను విలీనం చేసే చట్టం-5పై దాఖలైన పిటిషన్లతో గతంలో 23 చోట్ల ఎన్నికలు నిలిచిపోయాయి. అయితే వీటిలో మంగళగిరి-తాడేపల్లి, శ్రీకాళహస్తి, కావలి, అల్లూరుకి సంబంధించిన కేసులు ఇటీవల ఉపసంహరించుకున్నట్లు సమాచారం. మిగిలిన కేసుల పరిష్కారంపైనా వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు పురపాలక శాఖ ఎస్ఈసీకి నివేదించింది.

### పంచాయతీరాజ్ శాఖ గ్రీన్ సిగ్నల్

రాష్ట్రవ్యాప్తంగా 13,341 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు పంచాయతీరాజ్ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోర్టు కేసులు, ఇతర కారణాలతో దాదాపు వంద పంచాయతీల్లో మినహా, మిగిలిన చోట్ల ఎన్నికలు నిర్వహించవచ్చని ఎస్ఈసీకి స్పష్టం చేసింది. దీనికోసం ఇప్పటికే వార్డుల వారీగా ఓటర్ల తుది జాబితాలు ప్రచురించి, ఏర్పాట్లు ముమ్మరం చేసినట్లు నివేదికలో వివరించింది. 2021 ఎన్నికల సమయంలో విలీనం వివాదాలతో హైకోర్టులో కేసులు దాఖలు కావడంతో అప్పట్లో 354 పంచాయతీల్లో ఎన్నికలు ఆగిపోయాయి. వాటిలో కొన్ని కేసులు ఇప్పటికే పరిష్కారం కాగా, మరికొన్ని ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు పంచాయతీరాజ్ శాఖ తెలిపింది. ఏదిఏమైనా న్యాయపరమైన చిక్కులు తొలిగితే రాష్ట్రంలో అతి త్వరలోనే స్థానిక సమరం ఖాయంగా కనిపిస్తోంది.

### వెంటనే షెడ్యూల్ విడుదల

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ప్రభుత్వ శాఖల సన్నద్ధతపై నివేదికలు అందడంతో, కోర్టు కేసుల అడ్డంకులు తొలగిన వెంటనే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది.

# బలపడుతున్న అనుమానాలు... పవన్ గైర్హాజరుపై సోషల్ మీడియా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవలి కాలంలో కొన్ని కీలక ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం, టీడీపీ-జనసేన సోషల్ మీడియా గ్రూపుల మధ్య నడుస్తున్న సైలెంట్ వార్ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవలి కాలంలో కొన్ని కీలక ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం, టీడీపీ-జనసేన సోషల్ మీడియా గ్రూపుల మధ్య నడుస్తున్న సైలెంట్ వార్ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తున్నాయి. పవన్ కల్యాణ్ కేబినెట్ సమావేశం, సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవం , రాజ్‌భవన్‌లో గవర్నర్ ఏర్పాటు చేసిన ఎట్ హోమ్ కార్యక్రమానికి దూరంగా ఉండటాన్ని వైఎస్సార్‌సీపీ పెద్ద ఎత్తున హైలైట్ చేసే ప్రయత్నం చేసింది. కూటమిలో విభేదాలు మొదలయ్యాయని ప్రచారం ప్రారంభించింది అగ్రనాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ పరస్పర గౌరవంతోనే ముందుకు సాగుతున్నప్పటికీ.. సోషల్ మీడియా వేదికగా కిందిస్థాయి కార్యకర్తలు, సానుభూతి పరుల మధ్య వివాదాలు ముదురుతుండటం ప్రతికూల అంశంగా మారింది. స్థానిక నియోజకవర్గాల్లో ప్రాధాన్యత, పనుల కేటాయింపులు, పోస్టింగ్స్ విషయంలో టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య అసంతృప్తులు కనిపిస్తున్నాయి. ఒకరినొకరు టార్గెట్ చేసుకుంటూ పోస్టులు పెట్టుకోవడం ప్రత్యర్థులకు మంచి ఆయుధంగా మారుతోంది. అయితే ఈ సోషల్ మీడియా రచ్చను అరికట్టేందుకు ఇప్పటికే ఇరు పార్టీల అధినాయకత్వాలు హెచ్చరికలు జారీ చేస్తూ పరిస్థితిని కంట్రోల్ చేసే ప్రయత్నం చేస్తున్నాయి.వైసీపీ శ్రేణులు కూటమి దెబ్బతిందని ఎంత ప్రచారం చేస్తున్నప్పటికీ, సాధారణ ప్రజల్లో గానీ, ఓటర్లలో గానీ ఈ కథనాలపై విశ్వసనీయత కనిపించడం లేదు. 2024 ఎన్నికల్లో వచ్చిన భారీ విజయం కూటమి పునాది ఎంత బలంగా ఉందో స్పష్టం చేసింది. ప్రభుత్వపరంగా కీలక నిర్ణయాలు, సంక్షేమ పథకాల అమలు, అమరావతి పునర్నిర్మాణం వంటి ప్రతిష్టాత్మక అంశాల్లో చంద్రబాబు-పవన్ కల్యాణ్ ఇద్దరూ ఒకే మాటపై నడుస్తున్నారు. కాబట్టి కొన్ని చిన్న చిన్న గైర్హాజరులు , సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా కూటమి బంధం బలహీనపడిందని వారు ఆనందపడే ప్రయత్నం చేస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కూటమికి అసలైన సవాలుగా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల విజయాన్ని క్షేత్రస్థాయిలో నిలబెట్టుకోవాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సంపూర్ణ సమన్వయం అవసరం. గ్రామ స్థాయిలో స్థానాల సర్దుబాటు, నామినేషన్ల ఖరారు విషయంలో ఇరు పార్టీల మధ్య ఎలాంటి ఘర్షణ వాతావరణం రాకుండా చూసుకోవడమే అధినేతలకున్న పెద్ద టాస్క్. కింది స్థాయి క్యాడర్‌ను ఒకే వేదికపైకి తెచ్చి పోటీకి దించగలిగితే కూటమి తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించవచ్చు. పవన్ కల్యాణ్ గైర్హాజరుపై వస్తున్న ఊహాగానాలకు తెరపడాలంటే ఇరు పార్టీలు మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది.

## వెలిగొండ నిర్వాసితుల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదు

-మొదటిపేజీ తరువాయి

రూ.318 కోట్లు చెల్లించగా, తాజాగా మరో 1600 కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కులు అందాయి. దీంతో 4157 నిర్వాసిత కుటుంబాలకు ఇప్పటివరకు రూ.518 కోట్ల పరిహారం అందించినట్లైంది. త్యాగం చేసిన నిర్వాసితులకు అండగా నిలవడమే తమ సర్కార్ ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వెలిగొండ కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు పరిహారం అందిస్తూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. ఇప్పటివరకు రూ.518 కోట్లు పరిహారం చెల్లించామని, మిగిలిన మొత్తాన్ని కూడా త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మంచి చేసే ప్రభుత్వాలను ప్రజలు గుర్తించాలని, నిర్వాసితుల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వెలిగొండ నిర్వాసితులు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. 30 ఏళ్ల కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. మరోవైపు సొంత ఇళ్లు నిర్మించుకున్న కుటుంబాలకు పరిహారం అందించడంతోపాటు పునరావాస కాలనీల్లో మౌలిక వసతులపై సర్కార్ దృష్టి సారించింది. మొత్తం ఏడు ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో వసతుల కల్పన చేపట్టగా పనులు దాదాపు పూర్తయ్యాయి. దీంతో నిర్వాసిత కుటుంబాలు పునరావాస కాలనీలకు తరలివెళ్తున్నాయి. అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన వెలిగొండ నిర్వాసితులతో కలిసి నేతలు మాట్లాడారు. వెలిగొండ నిర్వాసితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం వెనక్కి తగ్గదని నేతలు స్పష్టం చేశారు. మిగిలిన రూ.400 కోట్ల పరిహారాన్ని కూడా త్వరలో చెల్లిస్తామని చెప్పారు. ఈ నెలలోనే నల్లమల సాగర్‌కు నీరందిస్తామని తెలిపారు. పూర్తికాని వెలిగొండ ప్రాజెక్టు పూర్తైనట్లు జగన్ జాతికి అంకితం చేయడం ప్రపంచంలో ఎనిమిదవ వింతని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. 'కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పనులను ఓ క్రమపద్ధతిలో పూర్తి చేసింది. నిర్వాసితులకు రూ.900 కోట్ల పరిహారం చెల్లింపులో వైఎస్ జగన్? పైసా కూడా చెల్లించలేదు. వెలిగొండ పనులు పూర్తి చేయడం ఎంత ముఖ్యమో నిర్వాసితులు కూడా అంతే ముఖ్యం. నిర్వాసితులకు సంబంధించిన ఏడు కాలనీల్లో నాలుగు కాలనీల్లో 100 శాతం మౌలిక వసతులు పూర్తయ్యాయి. మిగిలిన మూడు కాలనీల్లో పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని' నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

వెలిగొండ విషయంలో గత ప్రభుత్వం నిర్వాసితులను, రైతులను తీవ్రంగా మోసం చేసిందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆరోపించారు. పూర్తికాని ప్రాజెక్టును పూర్తైనట్లు ప్రకటించి జాతికి అంకితం చేసిన ఘనత వైఎస్సార్సీపీకే దక్కుతుందని విమర్శించారు. ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబే తిరిగి దీన్ని ప్రారంభిస్తున్నారని చెప్పారు. నిర్వాసితులు గ్రామాలను ఖాళీ చేసి పునరావాస ప్రాంతాలకు తరలివెళ్లాలని కోరారు. మరోవైపు చెప్పినట్లుగానే మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. వెలిగొండ నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించిన తర్వాతే నీటిని విడుదల చేస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. గత ఐదేళ్లలో రైతులకు జరిగిన అన్యాయాన్ని ప్రజలు గుర్తించారని చెప్పారు. ఈ ప్రాజెక్టును క్రమపద్ధతిలో పూర్తి చేయడంతోపాటు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికీ సమాన ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు. తమకు జిల్లాతో పాటు వెలిగొండ పూర్తి చేసిన సీఎం పేరు మీద చంద్రన్న మార్కాపురం జిల్లాగా పేరు పెట్టాలని 117 మంది శాసనసభ్యులు సంతకాలు చేశారని కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు.

### ప్రభుత్వం చేసిన సాయం మర్చిపోలేం

ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు అన్ని సౌకర్యాలు కల్పించారని నిర్వాసితులు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేసిన సాయం మర్చిపోలేమన్నారు. తాము చూడలేం అనుకున్న ప్రాజెక్టు పూర్తయినందుకు ఆనందంగా ఉందని భావోద్వేగానికి గురయ్యారు. మొత్తంగా వెలిగొండ నిర్వాసితుల త్యాగాలకు పరిహారంతో ప్రభుత్వం భరోసా కల్పించింది. మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ ఈ ప్రాజెక్టు పూర్తికి అడుగులు వేగవంతమయ్యాయి. ఇక నల్లమలసాగర్ జలాలతో ప్రకాశం ప్రాంత రైతుల కలలు సాకారం కావడమే లక్ష్యంగా సర్కార్? ముందుకు సాగుతోంది.

## క్షేత్రస్థాయి కేడర్ పై జగన్ గురి

**విజయవాడ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయంగా మరోసారి ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నాన్ని వేగవంతం చేస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం తర్వాత కొంతకాలం పార్టీ కార్యాలయానికే పరిమితమైన ఆయన ఇటీవల వరుస పర్యటనలు చేపడుతున్నారు. ఈ పర్యటనలు కేవలం పార్టీ నేతలను పరామర్శించేందుకే కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజల పరిస్థితిని అర్థం చేసుకునేందుకు కూడా ఉపయోగపడుతున్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.జగన్‌కు దాదాపు రెండు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉంది. ఈ కాలంలో ఎదురైన విజయాలు, పరాజయాల నుంచి ఆయన ఎన్నో విషయాలు నేర్చుకున్నారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా ప్రజల స్పందనను అంచనా వేయడంలో జగన్‌కు మంచి అవగాహన ఉందనే అభిప్రాయం ఆయన అనుచరుల్లో ఉంది. గత ఎన్నికల్లో పార్టీకి ఎదురైన ఫలితాలకు కేవలం ప్రభుత్వ వ్యతిరేకత మాత్రమే కారణం కాదని, సంస్థాగతంగా జరిగిన లోపాలు కూడా కీలక పాత్ర పోషించాయని వైసీపీ నాయకత్వం గుర్తించినట్లు తెలుస్తోంది.ఎన్నికల అనంతరం పార్టీ శ్రేణుల్లో కొంత నిరుత్సాహం కనిపించింది. పలువురు నాయకులు, కార్యకర్తలు రాజకీయంగా క్రియాశీలత తగ్గించుకోవడంతో క్షేత్రస్థాయిలో వైసీపీ బలహీనపడిందనే భావన ఏర్పడింది. ఈ నేపథ్యంలో జగన్ స్వయంగా ప్రజల్లోకి రావడం పార్టీ క్యాడర్‌కు కొత్త ధైర్యాన్ని ఇచ్చిందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.ఇటీవల గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర, కర్నూలు ప్రాంతాల్లో జగన్ పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఆయనను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడం పార్టీ నాయకుల్లో ఆసక్తిని పెంచింది. ఈ స్పందనను వైసీపీ నాయకత్వం రాజకీయంగా అనుకూల సంకేతంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజల్లో పార్టీకి పూర్తిగా ఆదరణ తగ్గిపోలేదని, సరైన కార్యక్రమాలతో తిరిగి బలపడే అవకాశం ఉందనే నమ్మకం కార్యకర్తల్లో ఏర్పడుతోందని సమాచారంఅయితే కేవలం జనసమీకరణతోనే రాజకీయ విజయాన్ని సాధించడం సాధ్యం కాదనే విషయం కూడా వైసీపీకి తెలుసని పరిశీలకులు అంటున్నారు. గతంలో జరిగిన సంస్థాగత లోపాలను సరిదిద్దడం, నియోజకవర్గ స్థాయిలో నాయకుల మధ్య సమన్వయం పెంచడం, కార్యకర్తలను మళ్లీ చురుగ్గా పనిచేసేలా చేయడం కీలకంగా మారనుంది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంతో పాటు పార్టీకి స్పష్టమైన కార్యాచరణ అవసరం.ఇదే సమయంలో జగన్ పర్యటనలు కూటమి పార్టీల్లో కూడా రాజకీయ చర్చకు కారణమవుతున్నాయని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న దశలో ప్రతిపక్ష నేతగా జగన్ ప్రజల్లో చురుగ్గా తిరగడం రాబోయే రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపవచ్చనే అంచనాలు ఉన్నాయి.మొత్తంగా చూస్తే జగన్ పర్యటనలు వైసీపీకి రాజకీయంగా మళ్లీ చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. ఇకపై కూడా ఇదే దూకుడును కొనసాగిస్తూ జిల్లాల వారీగా పర్యటనలు నిర్వహించాలని పార్టీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజల మధ్య నిరంతరం ఉంటూ పార్టీని పునర్నిర్మించడమే లక్ష్యంగా జగన్ ముందుకు సాగితే, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరిన్ని ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది

### మండలిలో..

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలి రోజే ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్‌సీపీ అనుసరించిన వ్యూహాత్మక వైఖరి రాజకీయంగా తీవ్ర విమర్శలకు దారితీసింది. ప్రజా సమస్యలపై పోరాడేందుకు దక్కిన అత్యున్నత రాజ్యాంగ వేదికైన శాసనసభను బహిష్కరించి, కేవలం శాసనమండలిలో డీఎస్సీపై వాయిదా తీర్మానం ఇవ్వడం ద్వారా ఆ పార్టీ తన బలహీనతను తానే బయటపెట్టుకుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అసెంబ్లీలో ప్రజాప్రతినిధులుగా గొంతు విప్పాల్సిన 11 మంది ఎమ్మెల్యేలు సభకు రాకుండా ముఖం చాటేయడం పార్టీ ప్రజాస్వామిక విశ్వసనీయతను ప్రజల్లో తీవ్రంగా దెబ్బతీస్తోంది.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తి గణాంకాలతో ప్రతిపక్ష వైఖరిని ఎండగడుతూ.. అసెంబ్లీకి వచ్చి డీఎస్సీ సహా ఏ అంశంపైనైనా చర్చించాలని పదేపదే విసిరిన సవాల్‌కు వైఎస్సార్‌సీపీ నుంచి అత్యంత పేలవమైన స్పందన వచ్చింది. సభలో ఉన్న ప్రజాప్రతినిధులెవరూ ఆ సవాల్‌ను స్వీకరించే సాహసం చేయకపోగా, సభకు వచ్చే అర్హతే లేని మాజీ మంత్రి పేర్ని నాని బయట మీడియా ముందుకొచ్చి తాను చర్చకు వస్తానని ప్రకటించడం రాజకీయ విశ్లేషకులను విస్మయానికి గురిచేసింది. ఎన్నికైన 11 మంది ఎమ్మెల్యేలలో ఏ ఒక్కరూ లోకేష్ సవాల్‌ను ఎదుర్కొనేందుకు ముందుకు రాకపోవడం పార్టీలోని నాయకత్వ లోపాన్ని స్పష్టం చేస్తోంది.ప్రజా సమస్యలపై సభలో నిలదీయకుండా గురువారం నాటి ప్రెస్ మీట్‌కు వాయిదా వేసుకోవడం ద్వారా ప్రతిపక్షం తనకు తానే రాజకీయంగా మరింత ఆత్మరక్షణలో పడింది.

# తెలుగు భాష అంశం పై శాసనసభలో యార్లగడ్డ వెంకట్రావ్ ఆవేదన.

- ఇంటర్‌లో తెలుగును తప్పనిసరి చేయాలని సూచన.
- యార్లగడ్డ సూచనల పై లోకేష్ సానుకూల స్పందన.
- తెలుగు పరి రక్షణకు కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం.
- కమిటీ లో యార్లగడ్డ ఉండాలని మంత్రి లోకేష్ సూచన.
- మాతృభాషను కాపాడటం అందరి బాధ్యత విద్యాశాఖ మంత్రి లోకేష్.

**అమరావతి, ఆగస్ట్ 19:** భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు భాష పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విద్యార్థులు తెలుగు మాట్లాడగలుగుతున్నప్పటికీ చదవడం, రాయడం చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభలో విద్య, తెలుగు భాష పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో తెలుగుకు ప్రాధాన్యం తగ్గిపోవడం, కార్పొరేట్ కళాశాలల్లో మార్కులు, ర్యాంకుల కోసం ఇతర భాషలను ప్రోత్సహించడం ఆందోళన కలిగించే అంశమన్నారు. విద్యా సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం మంచి పరిణామమని యార్లగడ్డ అన్నారు. అయితే తెలుగు భాష లోనే ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోవడం బాధాకరమన్నారు. పదో తరగతి వరకు సంస్కృతం చదవని విద్యార్థులు సైతం ఇంటర్మీడియట్‌లో ఎక్కువ మార్కులు వస్తాయనే ఉద్దేశంతో సంస్కృతాన్ని ద్వితీయ భాషగా ఎంచుకుంటున్నారని తెలిపారు. గతంలో ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు కొంత ప్రాధాన్యం ఉండేదని, ప్రస్తుతం జేఈఈ మెయిన్స్ వంటి ప్రవేశ పరీక్షల్లో ఇంటర్ మార్కులకు పెద్దగా సంబంధం లేకపోయినా కార్పొరేట్ కళాశాలలు ర్యాంకుల కోసం విద్యార్థులను ఇతర భాషల వైపు మళ్లిస్తున్నాయని పేర్కొన్నారు. తెలుగు భాష పై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా పరీక్షా విధానంలో మార్పులు తీసుకురావాలని యార్లగడ్డ సూచించారు. కఠిన మైన వ్యాకరణం, క్లిష్టమైన పద్యాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వకుండా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా పాఠ్యాంశాలను రూపొందించాలని కోరారు. తెలుగులో 98, 99 మార్కులు సాధించేలా ప్రశ్నపత్రాల రూపకల్పనలో మార్పులు చేస్తే విద్యార్థులు ఆ భాష వైపు ఆసక్తి చూపుతారని అన్నారు. ఇంటర్మీడియట్‌లో తెలుగును తప్పనిసరి ద్వితీయ భాషగా చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. తెలుగు చదవడం, రాయడం, మాట్లాడడం కొనసాగితేనే భాష భవిష్యత్ తరాలకు చేరుతుందని, మరో కొన్ని వందల సంవత్సరాలు తెలుగు సజీవంగా ఉండాలంటే ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు భాష అభివృద్ధికి గిడుగు రామమూర్తి పంతులు చేసిన కృషిని యార్లగడ్డ గుర్తుచేశారు. పద్య కవిత్వానికి పరిమిత మైన భాషను వ్యవహారిక భాష వైపు తీసుకురావడంలో గిడుగు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రస్తుతం తెలుగు మాట్లాడటం లోనే ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితితోపాటు బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసే ఫ్లెక్సీల్లో కూడా తెలుగు పదాలను తప్పుగా రాస్తున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు.

శ్రీకృష్ణదేవరాయల కాలంలో తెలుగు భాషకు ఉన్న ప్రాధాన్యాన్ని విదేశీ యాత్రికులు సైతం ప్రశంసించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాంటి గొప్ప భాషకు ప్రస్తుతం ఈ పరిస్థితి రావడం బాధాకరమన్నారు. తెలుగు భాషను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యాశాఖ మంత్రిని కోరారు.

యార్లగడ్డ సూచనల పై శాసనసభ ఉపసభాపతి కె. రఘు రామకృష్ణ రాజు స్పందిస్తూ తెలుగు భాష పరి రక్షణకు ఆధునిక గిడుగు రామమూర్తిగా మంత్రి నారా లోకేష్ ఉండాలని యార్లగడ్డ కోరుతున్నారని చమత్కరించారు. దీనికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ తాను కూడా ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్నానని, ఇంటర్మీడియట్‌లో సంస్కృతాన్ని ద్వితీయ భాషగా తీసుకున్నానని తెలిపారు. రాజకీయాల్లోకి వచ్చిన సమయంలో తెలుగు చదవడం, మాట్లాడటంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నానని చెప్పారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాతే తెలుగు చదవడం నేర్చుకున్నానని చెప్పారు. మండలి బుద్ధ ప్రసాద్ అంత అద్భుతంగా మాట్లాడలేకపోయినా కనీసం ఇబ్బంది లేకుండా తెలుగు మాట్లాడ గలుగుతున్నానని అన్నారు. తనలాంటి ఇబ్బందులను ప్రస్తుత తరం పిల్లలు ఎదుర్కోకూడదన్నదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. మాతృభాష చాలా కీలక మైనదని లోకేష్ అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా మాతృభాషను విస్మరించవద్దని పలుమార్లు సూచించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఆంగ్ల మాధ్యమం వైపు వెళ్లినప్పటికీ మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. తెలుగును మర్చిపోకుండా ఉండేందుకు ద్విభాషా పాఠ్యపుస్తకాలను తీసుకొచ్చి కొనసాగిస్తున్నామని తెలిపారు. తెలుగును తప్పనిసరి భాషగా తీసుకురావాలన్న సూచన పైనా సమగ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు భాష పరి రక్షణ, విద్యావిధానంలో అవసర మైన మార్పుల పై త్వరలో ఉన్నతస్థాయి సలహా కమిటీని ఏర్పాటు చేస్తామని లోకేష్ ప్రకటించారు. యార్లగడ్డ వెంకట్రావు కీలక సూచనలు చేసినందున ఆయన్ను కూడా కమిటీలో సభ్యుడిగా చేర్చాలని తెలిపారు. కమిటీ నామమాత్రంగా ఉండదని, రెండు మూడు సమావేశాలతో ముగించకుండా కనీసం పది సార్లు సమావేశ మై అవసర మైన నిర్మాణాత్మక మార్పుల పై చర్చించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కమిటీ చేసే సూచనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజలు తమ మాతృభాషకే ప్రాధాన్యం ఇస్తున్నారని లోకేష్ తెలిపారు. తాను దక్షిణ కొరియాకు వెళ్లినప్పుడు అక్కడి సమావేశాల్లో కొరియన్లు తమ మాతృభాష లోనే మాట్లాడారని, అవసర మైనప్పుడు అనువాదకుల ద్వారా ఇతర భాషల్లోకి అనువదించుకున్నారని వివరించారు. అభివృద్ధి చెందిన దేశాలు కూడా మాతృభాషను విస్మరించడం లేదని, మనం కూడా అదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మాతృభాష పరి రక్షణ కేవలం ప్రభుత్వం లేదా ఒక్క వ్యక్తి వల్ల సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోటీతత్వ ప్రపంచంలో ఇతర భాషలు నేర్చుకోవడంతోపాటు మాతృభాషను విస్మరిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలుగు భాష పరి రక్షణకు ఇప్పటికే కొన్ని సంస్కరణలు తీసుకొచ్చినప్పటికీ అవి సరిపోవని తాను భావిస్తున్నానని, అందరి సూచనలతో మరింత సమగ్రంగా ముందుకు వెళ్తామని లోకేష్ స్పష్టం చేశారు.





## మంత్రి సవిత నేతృత్వంలో బీసీ నాయకుల సంబరాలు.

- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం పై బీసీ నేతల హర్షాతిరేకాలు.





**తాడేపల్లి, పెన్ సత్తా, ఆగస్ట్ 19:** మంత్రి సవిత ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం పై బీసీ నేతలు హర్షాతిరేకాలతో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి గురుమూర్తి, పేరేపి ఈశ్వర్, మల్లెల ఈశ్వర్, కూటమి నాయకులు, కార్యకర్తలు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా ఆవిర్భవించినది టీడీపీ పార్టీ అని మంత్రి సవిత అన్నారు.

బీసీలకు వెన్ను దన్నుగా నిలిచినది అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు నాయుడే అన్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక గుర్తింపు సీఎం చంద్రబాబు తోనే అని, 1995 లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించన ఘనత చంద్రబాబుదే అన్నారు. బీసీలను గోరంగా మోసం చేసిన జగన్ బీసీ రిజర్వేషన్లకు 10 శాతం మేర కోత పెట్టాడన్నారు. జగన్ కుట్రతో 16 వేలకు పైగా పదవులకు బీసీలు దూరమైయ్యారు అన్నారు. కూటమి రాకతో బీసీలకు మరోసారి రాజకీయ అందలం ఎక్కించారు అని, బీసీలకు ఇచ్చిన మాట నిలుపుకున్న సీఎం చంద్రబాబు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లతో బీసీలకు రాజకీయాల్లో ప్రాధాన్యం అని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధిస్తుంది అని మంత్రి సవిత అన్నారు.

## క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించే దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

- శాప్ చైర్మన్ రవినాయుడు ని, శాప్ ఎండీ భరణి ని కలిసిన ఎమ్మెల్యే.
- ఇండోర్ హాల్, స్క్వాష్ కోర్టు నిర్మించాలని విజ్ఞప్తి.
- సానుకూలంగా స్పందించిన శాప్ చైర్మన్ రవి నాయుడు.



**అనంతపురం, పెన్ సత్తా, ఆగస్ట్ 19:** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో క్రీడల్ని, క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడలో ఆయన శాప్ చైర్మన్ రవి నాయుడు ని, శాప్ ఎండీ భరణి ని కలిశారు. నియోజకవర్గం లోని యువత, క్రీడాకారుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు, వారికి మెరుగైన క్రీడా మౌలిక వసతులు, శిక్షణా సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఖేలో ఇండియా' పథకం కింద అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మల్టీపర్పస్ ఇండోర్ హాల్, స్క్వాష్ కోర్టు నిర్మాణానికి అవసర మైన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతిపాదిత మల్టీపర్పస్ హాల్, స్క్వాష్ కోర్టు ద్వారా స్థానిక యువత, క్రీడాకారులు నిత్య శిక్షణ పొందడంతో పాటు వివిధ స్థాయి పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలను మరింతగా మెరుగు పరుచుకునే అవకాశం లభిస్తుందన్నారు. అదే విధంగా యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని, క్రమశిక్షణను, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఈ సదుపాయాలు ఎంతో దోహదపడతాయన్నారు. అర్బన్ నియోజకవర్గంలో అనువైన స్థలాన్ని గుర్తించి మల్టీపర్పస్ హాల్, స్క్వాష్ కోర్టు నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రతిపాదనను సిద్ధం చేసి, ఖేలో ఇండియా పథకం కింద అవసర మైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. వీటిని నిర్మాణానికి కావాల్సిన నిధులను మంజూరు చర్యలు తీసుకోవాలని కోరారు. దీని పై శాప్ చైర్మన్ రవి నాయుడు సానుకూలంగా స్పందించారు. మల్టీపర్పస్ ఇండోర్ హాల్, స్క్వాష్ కోర్టు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# జిల్లేడు బండ రిజర్వాయర్ పై కదలిక.





- పరిహారం ఇవ్వకుండానే గతంలో పనులు.
- మట్టిపనులకే పరిమిత మైన ప్రాజెక్టు.
- చర్చించిన మంత్రులు సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు.
- ఇంజనీర్ల బృందం ద్వారా అధ్యయనం చేయించాలని నిర్ణయం.
- మంత్రులను కలుసుకున్న బాధిత రైతులు.

**అమరావతి, ఆగస్టు 19:** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం పాడరాళ్లపల్లి రైతుల సమస్య పై ప్రభుత్వం దృష్టి సారించింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రైతులకు నష్టపరిహారం చెల్లించకుండానే జిల్లేడుబండ రిజర్వాయర్ పనులు చేపట్టారని, పనులు కూడా పూర్తి స్థాయిలో సాగకుండా కేవలం మట్టిపనులకే పరిమితమయ్యాయని, స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని నిర్ణయించారు. రిజర్వాయర్ ఎత్తు పెంపుతో ప్రస్తుతం సాగులో ఉన్న భూములు, గ్రామం ముంపునకు గురయ్యే పరిస్థితి పై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ అంశం పై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం శాసనసభ ప్రాంగణంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో చర్చించారు. పాడరాళ్లపల్లి గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యను వివరించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను పూర్తిస్థాయిలో పరిశీలించేందుకు ఇంజినీర్ల బృందాన్ని గ్రామానికి పంపాలని నిర్ణయించారు. 18 ఏళ్లుగా సాగు, ఇప్పుడు ముంపు భయం.

ముదిగుబ్బకు సుమారు నాలుగు కిలో మీటర్ల దూరం లోని పాడరాళ్లపల్లి పరిసరాల్లో జిల్లేడుబండ వాగు పై సుమారు 18 ఏళ్ల క్రితం రిజర్వాయర్ నిర్మించారు. అప్పట్లో కొంత భూమి ముంపునకు గురైంది. మిగిలిన భూములకు సాగునీరు అందడంతో రైతులు ఏటా రెండు, మూడు పంటలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు రిజర్వాయర్ ఎత్తు పెంచే ప్రతిపాదనతో మిగిలిన సాగుభూములు కూడా ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ జీవనాధార మైన భూములను కోల్పోవాల్సి వస్తుందని చెబుతున్నారు.

**పరిహారం లేకుండానే పనులా?:**

గతంలో ప్రాజెక్టు పనులు ప్రారంభించినప్పటికీ ప్రభావిత రైతులకు నష్టపరిహారం చెల్లింపు, పునరావాస చర్యలు పూర్తికాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. ప్రాజెక్టు నిర్మాణం కూడా ఆశించిన స్థాయిలో ముందుకు సాగకుండా ప్రధానంగా భూమి పనులకే పరిమిత మైందని పేర్కొంటున్నారు. ఇప్పుడు రిజర్వాయర్ ఎత్తు పెంపు చేపడితే తమ పరిస్థితి ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. రిజర్వాయర్ కరకట్ట గ్రామానికి సమీపంగా నిర్మిస్తే నీటి నిల్వ గ్రామం కంటే ఎత్తులో ఉండే అవకాశం ఉందని, వర్షాలు, వాగులు, వంకల నుంచి వచ్చే నీరు గ్రామంలో నిలిచిపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిహారం, పునరావాసం కోరుతున్న రైతులు.

ముంపునకు గురయ్యే భూములకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, ఇళ్లు కోల్పోయే వారికి పునరావాసం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పుట్టపర్తి రహదారి సమీపంలో ఇంటి స్థలాలు ఇస్తామని గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల ఆందోళనలను పరిగణన లోకి తీసుకున్న మంత్రులు ముందుగా ఇంజినీర్ల బృందాన్ని పాడరాళ్లపల్లికి పంపి రిజర్వాయర్ ఎత్తు పెంపుతో కలిగే ప్రభావాన్ని సమగ్రంగా పరిశీలించనున్నారు. గ్రామం, సాగుభూములు, ఇళ్లు, నీటి ప్రవాహ మార్గాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయనున్నారు. పరిశీలన నివేదిక ఆధారంగా రైతులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యల పై ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రులు తెలిపారు. గతంలో పరిష్కారం కాని సమస్యకు క్షేత్రస్థాయి పరిశీలనతో పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అనంతరం బాధిత రైతులు శాసనసభ ప్రాంగణంలో రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ తో కలిసి రామానాయుడు కి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్





**అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్టు 19:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో పాల్గొనేందుకు ఈనెల 22 న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ తో కలిసి కే-కోటపాడు మండలం ఏ కోడూరు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాల్లో అధికారులు చేపడుతున్న సబా స్థల ఏర్పాట్లను, హెలిపాడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం జిల్లా అధికారులతో ఏ కోడూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో సమావేశం నిర్వహించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. హెలిపాడ్ పనులు, విద్యుత్ సరఫరా, ట్రాన్స్పోర్ట్, త్రాగునీరు, పారిశుధ్యం, పీఏ సిస్టం ఏర్పాటు తదితర అంశాల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, బండారు అప్పల నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

## గుడి లోవ లో ప్రారంభ మైన ఆర్ఎస్ఎస్ మూడు రోజుల బైఠక్.




**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్ట్ 19:**విశాఖపట్నం సమీపం లోని గుడి లోవ 'విజ్ఞాన్ విహార్' పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అఖిల భారత సమన్వయ సమావేశం బుధవారం ఉదయం ప్రారంభ మైంది. భారత్ మాత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించడం ద్వారా సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ జీ, సర్ కార్యవాహ దత్తాత్రేయ హోసబలే జీ ఈ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశం ఆగస్టు 21 వ తేదీ సాయంత్రం వరకు కొనసాగుతుంది. ఈ వార్షిక అఖిల భారత సమన్వయ సమావేశానికి పూజ్య డా. మోహన్ భగవత్ జీ, దత్తాత్రేయ హోసబలే జీ లతో పాటు సహ-సర్కార్యవాహకులందరూ ఇతర కేంద్ర కార్యవర్గ సభ్యులు హాజరవుతారు.

ఈ సమన్వయ సమావేశానికి ఆర్ఎస్ఎస్ ప్రేరణతో ప్రారంభ మై పనిచేస్తున్న భారతీయ మజ్దూర్ సంఘ్, విశ్వ హిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ, అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్, భారతీయ కిసాన్ సంఘ్, రాష్ట్ర సేవికాసమితి లతో పాటు సంఘ్ స్ఫూర్తితో పనిచేస్తున్న మొత్తం 32 విభిన్న సంస్థల నుండి జాతీయ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అఖిల భారత సంస్థాగత కార్యదర్శులు కొంత మంది ఎంపిక చేసిన కార్యకర్తలు హాజరయ్యారు.ద

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

- రామయ్య పట్నంలో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం



**సోంపేట పెన్ సత్తా, ఆగస్ట్ 19:**:సోంపేట మండలంలోని గొల్లగండి పంచాయతీ రామయ్యపట్నం గ్రామంలో బుధవారం "రెండు ఏళ్ల- నమ్మకము అభివృద్ధి, సంక్షేమము ఇంటింటికి" కార్యక్రమం టిడిపి నాయకులు నిర్వహించారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మడ్డు. రాజారావు,నిట్ట.గోపాల్ గ్రామస్తులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వము అధికారం చేపట్టిన నుండి ప్రజాభివృద్ధి కార్యక్రమాలు మెండుగా సాగుతున్నాయని పేర్కొన్నారు.అమరావతి తో పాటు రాష్ట్ర నలుమూలల సమగ్ర అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్. కోదండరాం,ఎన్.లోకనాదం, ఎస్పీ.ప్రసాద్,ఎం.బాలకృష్ణ, ఎం.దానమ్మ,ఎం.వెంకటమ్మ మరియు మహిళలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఛాయాచిత్రం చరిత్రను సమాజానికి, భావితరాలకు అందించే శక్తివంత మైన మాధ్యమం.

- వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ న్యూస్ ఇన్ ఫ్రేమ్స్ ఫోటో ఎగ్జిబిషన్ అద్భుతం.
- సమాజం లోని వాస్తవ పరిస్థితులను కళ్లకు కట్టిన ఫోటో జర్నలిస్టులకు అభినందనలు.
- జాతీయ, రాష్ట్ర స్థాయిలో అవార్డులు సాధించిన ఫోటో జర్నలిస్టులకు సన్మానం.
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.

**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 19:** ఛాయాచిత్రం ఒక సందర్భాన్ని మాత్రమే కాకుండా ఆ కాలం లోని చరిత్రను, సమాజాన్ని భావితరాలకు తెలియజేసే శక్తివంత మైన మాధ్యమమని, ప్రతి ఛాయాచిత్రం ఒక కథను చెబుతుందని, ఆ కథను భావితరాలకు చేరవేస్తుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ (విపిజేఏ) ఆధ్వర్యంలో విశాఖ మ్యూజియంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల న్యూస్ ఇన్ ఫ్రేమ్స్ వార్షిక ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ ను కమిషనర్ ముఖ్య అతిథిగా సందర్శించారు.

ఈ సందర్భంగా వివిధ సందర్భాలు, సంఘటనలను ప్రతిబింబిస్తూ ఫోటో జర్నలిస్టులు తీసిన ఛాయా చిత్రాలను కమిషనర్ ఆసక్తిగా తిలకించి, వాటి వెనుక ఉన్న సందర్భాలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని విశిష్ట ఛాయా చిత్రాలను తన కెమెరాలో స్వయంగా బంధించారు. సమాజం లోని వాస్తవ పరిస్థితులు, భావోద్వేగాలు, ముఖ్య మైన సంఘటనలను ఒక్క ఛాయాచిత్రం ద్వారా ప్రజలకు ప్రభావవంతంగా తెలియజేయగలగడం ఫోటో జర్నలిస్టుల ప్రత్యేకత అని పేర్కొంటూ, ప్రదర్శన లోని చిత్రాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని వారిని అభినందించారు. ఫోటోగ్రఫీ రంగంలో ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ ఫోటోగ్రఫీ పోటీల్లో జాతీయ అవార్డు పొందిన కె.ఆర్. దీపక్, కన్సోలేషన్ అవార్డులు పొందిన వై. రామకృష్ణ, పి.ఎల్. మోహన్ రావు, ఆలపాటి శరత్ కుమార్, పిల్లా నగేష్, కె. మురళీకృష్ణ, టి. గణేష్ కుమార్లను కమిషనర్ సత్కరించి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఇటువంటి ప్రదర్శనలు ముఖ్యంగా విద్యార్థుల్లో ఫోటోగ్రఫీ, జర్నలిజం పట్ల అవగాహన, ఆసక్తిని పెంపొందిస్తాయని, నగర ప్రజలతో పాటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఈ రెండు రోజుల ప్రదర్శనను సందర్శించాలని సూచించారు. ఈ సందర్భంగా వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు వై. రామకృష్ణ, విశాఖలో జరిగిన పలు జాతీయ, అంతర్జాతీయ కార్యక్రమాలతో పాటు నగర చరిత్ర, అభివృద్ధిని ప్రతిబింబించే ఫోటో జర్నలిస్టుల విశిష్ట ఛాయాచిత్రాలను సందర్భానుసారంగా విశాఖ మ్యూజియంలో ప్రజల సందర్శనార్థం ప్రదర్శించేందుకు అవకాశం కల్పించాలని కమిషనర్‌ను కోరారు. దీని పై కమిషనర్ సానుకూలంగా స్పందించి అందుకు అంగీకారం తెలిపారు. తొలిరోజు ఫోటో ఎగ్జిబిషన్‌ను వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో సందర్శకులు తిలకించారు. ఛాయాచిత్రాలను ఆసక్తిగా వీక్షించిన విద్యార్థులు తమ అనుభూతులను పంచుకోగా, పలువురు సందర్శకులు విశిష్ట ఛాయాచిత్రాల వద్ద సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు.

ఆగస్టు 19, 20 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విశాఖ మ్యూజియంలో ఈ ఫోటో ఎగ్జిబిషన్ ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టుల కార్యదర్శి గంట్ల శీను బాబు, నగరానికి చెందిన మేధావులు, అధ్యాపకులు, వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ప్రతినిధులు, ఫోటో జర్నలిస్టులు, అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.







# హెచ్పిసిఎల్, ఈఐసిఎల్ కేంద్రాల్లో ఆక్టోపస్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్.



**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 19**: అత్యవసర పరిస్థితులు, ఉగ్రవాద దాడులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు భద్రతా బలగాల సంసిద్ధతను పరీక్షించే ఉద్దేశంతో హెచ్పిసిఎల్, ఈఐసిఎల్ కేంద్రాలలో అక్టోపస్ దళం ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. బుధవారం జి. విశ్వనాథ్, డీఎస్పీ, పి. జగ్గ నాయుడు డీఎస్పీ, బి. కృష్ణ డీఎస్పీ పర్యవేక్షణలో ఈ మాక్ డ్రిల్ నిర్వహించబడింది. ఈ విన్యాసంలో సుమారు 100 మంది అక్టోపస్ సిబ్బంది, అందులో 10 మంది రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. అక్టోపస్ దళంతో పాటు సిఐఎస్ఎఫ్, డిస్ట్రిక్ట్ సివిల్ పోలీస్, ఏఆర్ ఫోర్స్, వైద్య, అగ్నిమాపక, రెవెన్యూ బృందాలు సమన్వయంతో పాల్గొన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వివిధ శాఖలు, భద్రతా బలగాల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరచడం, స్పందించే సమయాన్ని తగ్గించడం, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించడం, భద్రతా సిబ్బంది సంసిద్ధతను పరీక్షించడం ఈ మాక్ డ్రిల్ ప్రధాన ఉద్దేశ్యం.


అక్టోపస్ దళం ప్రాముఖ్యత

అక్టోపస్ (ఆర్గనైషన్ ఫర్ కౌంటర్ టెర్రర్ ఆపరేషన్స్) అనేది ఉగ్రవాదం ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన ప్రత్యేక దళం. కీలక మౌలిక సదుపాయాలు, వ్యూహాత్మక ప్రాంతాలు మరియు ప్రజల భద్రత పరి రక్షణలో ఈ దళం కీలక పాత్ర పోషిస్తుంది. చమురు శుద్ధి కేంద్రాలు, ఇంధన నిల్వ కేంద్రాలు వంటి కీలక మౌలిక సదుపాయాల భద్రతకు అధిక ప్రాధాన్యత ఉన్నందున, ఇలాంటి మాక్ డ్రిల్స్ ద్వారా భద్రతా బలగాల సంసిద్ధతను ఎప్పటి కప్పుడు సమీక్షించడం అవసరం. వివిధ విభాగాల మధ్య సమన్వయం, వేగవంత మైన స్పందన, సమర్థవంత మైన కార్యాచరణ సామర్థ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి విన్యాసాలు ఎంతగానో దోహదపడతాయని అధికారులు తెలిపారు. ప్రజల భద్రత, కీలక మౌలిక సదుపాయాల రక్షణ, దేశ సమగ్రతను కాపాడేందుకు భద్రతా బలగాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు.




# ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థులకు అసెంబ్లీ సందర్శనకు అవకాశం.

**అమరావతి, ఆగస్ట్ 19:** ఆంధ్రా యూనివర్సిటీకి చెందిన ఎం.ఏ. పొలిటికల్ సైన్స్ విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమరావతికి వెళ్లి ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం శాసనసభలో జరుగుతున్న సమావేశాల తీరును ప్రత్యక్షంగా వీక్షించి, చట్టసభ కార్యకలాపాలు, ప్రజా సమస్యల పై చర్చలు, ప్రజాస్వామ్య పాలనా విధానం తదితర అంశాలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం స్పీకర్ తో కలిసి విద్యార్థులు ఫొటోలు దిగుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు మాట్లాడుతూ పుస్తకాల ద్వారా తెలుసుకునే శాసనసభ వ్యవస్థను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అనుభవం తమ విద్యాభ్యాసంతో పాటు భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు.



ప్రజాస్వామ్య వ్యవస్థ పై యువతకు అవగాహన పెంపొందించడం, రాజకీయ మరియు శాసన ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిచయం చేయడం ద్వారా బాధ్యతాయుత మైన పౌరులను తీర్చిదిద్దవచ్చని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం విద్యాసంస్థలకే పరిమితం కాకుండా ప్రజాస్వామ్య సంస్థల పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రేమానందం, అధ్యాపకులు నాగరాజు, సత్యనారాయణ, ఇతర అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, ఎం.ఏ. పొలిటికల్ సైన్స్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్రపతి అవార్డు అందుకున్న నరసింహారావు





**అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్టు 19**: అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఆర్ఎస్ఐ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సిరికి లక్ష్మీ నరసింహా రావు ప్రతిష్టాత్మక ప్రెసిడెంట్ మెరిటోరియస్ సర్వీస్ మెడల్ – 2024 (ఉత్తమ సేవా పతకం) అందుకున్నారు. అమరావతి (నేలపాడు)లో వైభవంగా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. విధుల్లో ఆయన ప్రదర్శించిన అత్యున్నత క్రమశిక్షణ, నిబద్ధత, విశిష్ట సేవలను గుర్తించి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. లక్ష్మీ నరసింహా రావు కి పోలీస్ శాఖలో 43 ఏళ్ల సుదీర్ఘ సేవా అనుభవం ఉంది. అందులో గత 25 ఏళ్లుగా విశాఖపట్నం సిటీ, అనకాపల్లి, ఏఎస్ఆర్ జిల్లాల్లో క్లూస్ టీమ్ విభాగంలో సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. హత్యలు, దొంగతనాలు, రాబరీ, డకోయిటీ, అనుమానాస్పద మరణాలు తదితర సంఘటనల్లో ఘటనా స్థలాల నుంచి భౌతిక ఆధారాలను అత్యంత నైపుణ్యంతో సేకరించారు. సేకరించిన ఆధారాలను ఎఫ్ఎస్ఎల్ ద్వారా దర్యాప్తు అధికారులకు (ఐఓ) అందించి, క్లిష్టమైన కేసుల్లో నిందితులకు న్యాయస్థానాల్లో శిక్షలు పడేలా కీలక పాత్ర పోషించారు.
70 క్యాష్ రివార్డులు, 20 జీఎస్సీలు,
సేవా పతకాలు గతంలో సాధించిన పురస్కారాలు, వీటన్నింటికీ మకుటంగా ఇప్పుడు రాష్ట్రపతి ఉత్తమ సేవా పతకం దక్కడం విశేషం. రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆర్ఎస్ఐ లక్ష్మీ నరసింహా రావు ను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ని బుధవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాల సేకరణ అత్యంత కీలక మైనదన్నారు. లక్ష్మీ నరసింహా రావు క్లూస్ టీమ్‌లో 25 ఏళ్లుగా నిబద్ధతతో అందించిన సేవలు ప్రశంసనీయం. ఆయన కృషికి దక్కిన సరైన గుర్తింపు ఇది. ఇది అనకాపల్లి జిల్లా పోలీస్ యంత్రాంగానికి దక్కిన గొప్ప గౌరవం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, క్లూస్ టీమ్ ఇన్ స్పెక్టర్ టి.విజయ, తోటి సిబ్బంది పాల్గొని ఆర్ఎస్ఐ లక్ష్మీ నరసింహారావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థులతో వాటర్ క్యాన్లు మోయించిన ప్రధానోపాధ్యాయుడి ని సస్పెండ్ చేయాలి.





**ధర్మవరం, పెన్ సత్తా, ఆగస్ట్ 19:** శివానగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో సుమారు 500 మీటర్ల దూరం లోని ఉన్న వాటర్ ప్లాంట్ నుంచి పాఠశాల వరకు విద్యార్థులతో వాటర్ క్యాన్లు మోయిస్తున్న ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని ధర్మవరం పట్టణం లోని ఆర్డిఓ రాంభూపాల్ రెడ్డి కి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం విద్యార్థి సంఘం నాయకులు, పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, ఏఐఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కనుమ దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులను విద్యాబోధనకు బదులుగా బోధనేతర పనులకు వినియోగించడం వారి విద్యా హక్కులను దెబ్బతీయడమే కాకుండా భద్రతకు ప్రమాదకరమని వారు అన్నారు. ప్రధానోపాధ్యాయుడి విధుల పై గతంలో కూడా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని తెలిపారు. విద్యార్థులతో వాటర్ క్యాన్లు మోయించిన ఘటన పై ఉన్నతస్థాయి అధికారులతో విచారణ జరిపి వాస్తవాలను వెలుగు లోకి తీసుకొని వచ్చి ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేసి శాఖాపర మైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులు, భద్రత విషయంలో నిర్లక్ష్యం చేస్తే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ.



**అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్ట్ 19:** కోట్ని వీధిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవం సంబంధించిన ఆహ్వాన పత్రికను కోట్ని వీధి పంచాయతీ పెద్దల సమక్షంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ భీమరశెట్టి రామ్కికి విడుదల చేశారు. ఈ పండుగ 27-08-2026 నుంచి, నెల పండుగగా 24-09-2026 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, రద్దీ నియంత్రణ, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి అవసర మైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టాలని రామ్కి సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్, ధర్మకర్తలు ఇల్లపు పరమేశ్వర రావు, కోట్ని సాయి కుమార్, చెట్టుపల్లి సత్యనారాయణ కుమార్, వడ్డాది వంశీ, ఇందుగబిల్లి కవితారాణి, కోట్ని వీధి పంచాయతీ పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు గ్రామ ప్రణాళికలు



**అచ్యుతాపురం, పెన్ సత్తా, ఆగస్ట్ 19**మహిళల అవసరాలు, సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటి పరిష్కారానికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎస్.ఎస్. శివలక్ష్మి అన్నారు. అచ్యుతాపురం వెలుగు కార్యాలయంలో బుధవారం గ్రామ సంస్థల సహాయకులకు (వీఓఏలు) గ్రామ సౌభాగ్య, స్థితిస్థాపక ప్రణాళిక (వీపీఆర్‌పీ)పై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 1,803 స్వయం సహాయక సంఘాల్లో 18,866 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. వారి జీవనోపాధి, హక్కులు, ప్రభుత్వ సేవలు, వనరుల వినియోగం, సామాజిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు. మహిళలకు అవసరమైన అవగాహన, అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం చేయవచ్చున్నారు. గ్రామస్థాయి ప్రణాళికలు మహిళల జీవన ప్రమాణాల్లో మార్పు తీసుకొచ్చేలా రూపొందించాలని సూచించారు.
శిక్షకులు ఈ. రాజా రమేష్‌బాబు, పి. లావణ్య గ్రామ అవసరాలను గుర్తించడం, వాటికి ప్రాధాన్యత నిర్ణయించడం, అభివృద్ధి ప్రణాళికను రూపొందించే విధానాన్ని వివరించారు. 65 మంది వీఓఏలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసరావు, కంప్యూటర్ పర్యవేక్షకుడు మహేష్, సీసీలు నాగరాజు, రాంబాబు, పద్మావతి, కృష్ణ, సరోజిని, దేముడు పాల్గొన్నారు.

# షెడ్ ను నిర్మించి దేవస్థానానికి అందించిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.


- బ్యాటరీ వెహికల్ రక్షణ కోసం నూతన షెడ్ నిర్మాణం ?ఈవో జల్లేపల్లి వెంకట్రావు.
- సంస్థ ప్రతినిధుల సమక్షంలో షెడ్ సంప్రదాయబద్ధంగా ప్రారంభోత్సవం.



**సింహాచలం, పెన్ సత్తా, ఆగస్టు 19:**
సింహాచల క్షేత్రానికి విచ్చేసే వృద్ధులు, దివ్యాంగ భక్తుల రవాణా సౌకర్యార్థం వినియోగిస్తున్న బ్యాటరీ వెహికల్ భద్రత కోసం ప్రముఖ పారిశ్రామిక సంస్థ 'కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్' విశాఖపట్నం యూనిట్ సుమారు రూ. 5 లక్షల వ్యయంతో నూతన షెడ్‌ను నిర్మించి దేవస్థానానికి అందజేసింది.
సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్సార్) కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ఈ షెడ్‌ను బుధవారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు సమక్షంలో కోరమాండల్ సంస్థ ఉన్నతాధికారులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఈ షెడ్‌ను అధికారికంగా దేవస్థానం యాజమాన్యానికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధులు ఆర్. షణ్ముగం (యూనిట్ హెడ్), రంగకుమార్ ( ఏవీపీ – హెచ్ఆర్),
కె.వి.వి.వై.ఎస్. నారాయణ (ఏవీపీ – హెచ్ఆర్), వెంకటరమణ (సీఎస్సార్ మేనేజర్), దేవస్థానం తరఫున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బందారు రాంబాబు, డీఈ రామరాజు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. తిరుమలేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయ ఈవో జల్లేపల్లి వెంకట్రావు మాట్లాడుతూ కొండ పైకి విచ్చేసే వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని, దేవస్థానంలో మౌలిక వసతుల కల్పనకు కోరమాండల్ సంస్థ ముందుకొచ్చి సహకారం అందించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. భక్తుల సంక్షేమం కోసం సేవా భావంతో సహకరిస్తున్న సంస్థ ప్రతినిధులకు దేవస్థానం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విశాఖ జిల్లా మత్స్యకార అధ్యక్షుడిగా వాసుపల్లి ధనరాజు.

- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘన సత్కారం.
- పదవి అంటే అలంకారం కాదు బాధ్యత.
- మత్స్యకారుల సమస్య పరిష్కారాల పై పోరాటం చేయాలి.
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్.



**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్ట్ 19:**దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ అందించిన సహకారానికి రుణపడి ఉంటామని, మత్స్యకారుల అభివృద్ధికి, సమస్య పరిష్కారానికి తన వంతు పోరాటం చేస్తానని విశాఖ జిల్లా మత్స్యకార అధ్యక్షుడు వాసుపల్లి ధనరాజు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆశీలమెట్ట కార్యాలయంలో బుధవారం దనరాజు మత్స్యకారులతో కలిసి వాసుపల్లి గణేష్ కుమార్ కు ఘన సత్కారం చేశారు. బాణాసంచా కాల్చి వాసుపల్లికి ఘన స్వాగతం పలికారు, శాలువా కప్పి సత్కరించారు. మత్స్యకారులను గుర్తించి సముచిత స్థానం కల్పించిన జగన్మోహన్ రెడ్డికి, పార్టీ పెద్దలకు, దక్షిణ ప్రజల ఆపద్బాంధవుడు వాసుపల్లి గణేష్ కుమార్ కి రుణపడి ఉంటానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ పదవి అంటే అలంకరణ కాదని, మన అధినేత జగన్ మోహన్ రెడ్డి మాదిరిగా బాధ్యత ధైర్యం ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రజలకు జవాబుదారితనం ఉండాలన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు మత్స్యకారుల అణిచివేతకు కారకుడఅయ్యారన్నారు. అక్షరాస్యత లేని మా మత్స్యకారులను 40 ఏళ్లుగా మోసం చేయడమే కాకుండా, ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోను కూడా చిత్తు కాగితంలా చూస్తాడని ఆరోపించారు. అంటరానితనాన్ని అరాచకానికి రూపుమాపాలంటే మళ్లీ జగన్ మోహన రెడ్డి నాయకత్వం అధికారం లోకి రావాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పై పోరాటం చేయాలన్నారు. అనంతరం వాసుపల్లి ధనరాజుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ లింగం శ్రీను, స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ లండ రమణ,జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్,వార్డ్ ప్రెసిడెంట్ నీలపు సర్వేశ్వరరెడ్డి, గురజరాపు రవి,జిల్లా వాలంటీర్ విభాగం వైస్ ప్రెసిడెంట్ దూడ అప్పారావు,జిల్లా స్టూడెంట్ విభాగం వైస్ ప్రెసిడెంట్ గరికిన వెంకటేష్,జిల్లా బీసీ సెల్ కమిటీ దూడ తాతారావు, జిల్లా మత్స్యకార నాయకులు దూడ అచ్చుత తదితరులు పాల్గొన్నారు.

# జెన్ జీపై మోదీ సర్కార్ ఫోకస్

దేశంలోని యువతీయువకులను (జెన్ జీ)ని ఆకట్టుకునేందుకు, వారికి మరింత దగ్గరయ్యేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమాన్ని చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా దేశంలోని యూనివర్సిటీలకు ప్రతి రోజూ ఒక కేంద్ర మంత్రిని పంపించాలని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం యోచిస్తోంది. 'వన్ డే, వన్ యూనివర్సిటీ' పేరుతో చేపట్టనున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులతో మంత్రులు నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలు, సమస్యలు, దేశానికి సంబంధించిన వివిధ అంశాలపై వారి ఆలోచనలను తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కేవలం ప్రభుత్వ పథకాల్ని ప్రచారం చేయడం మాత్రమే కాకుండా, యువత ఏమనుకుంటున్నారు?, వారి ప్రధాన సమస్యలు ఏంటి? దేశంలో జరుగుతున్న పరిణామాలపై వారి అభిప్రాయాలు ఎలా ఉన్నాయి? వంటి అంశాల్ని తెలుసుకోవడంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టనుంది. విద్యార్థులకు ముఖ్యంగా యువత కోసం అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవకాశాల్ని కూడా కేంద్ర మంత్రులు వివరించనున్నారు. విద్యార్థుల కోపాన్ని తగ్గించి, వారితో నేరుగా మాట్లాడేందుకే ఈ కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంపై చర్చ జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇటీవల దేశవ్యాప్తంగా నీట్ సహా ఇతర ప్రధాన ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం కలకలం రేపింది. తర్వాత దిల్లీలోని జంతర్ మంతర్ సహా అనేక ప్రాంతాల్లో విద్యార్థులు చేపట్టిన భారీ నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో కేంద్రం తాజా నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా జులై 20న ఆందోళన బాట పట్టిన విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్ తీవ్ర విమర్శలకు దారితీసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కూడా ప్రతిపక్షాలు ఈ అంశంపై నిరసనలు తెలిపాయి. ఈ వివాదాల నడుమ జులై 25న ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే యువతలో నెలకొన్న అసంతృప్తిని తొలగించి, వారిలో నమ్మకాన్ని కలిగించేందుకు కేంద్రం నేరుగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.



ఇంకా ఈ వన్ డే వన్ యూనివర్సిటీ ఇనిషియేటివ్‌ను సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇద్దరు మంత్రులకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ- విశ్వవిద్యాలయాలు, ఇతర కేంద్ర మంత్రుల్ని సమన్వయం చేయనున్నారు. కేటాయించిన రోజున ఒక కేంద్ర మంత్రి వర్సిటీకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడతారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (ఖ+జ) లెక్కల ప్రకారం దేశంలో 57 కేంద్ర విశ్వవిద్యాలయాలు, 522 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు సహా మొత్తం 1300 కంటే ఎక్కువ యూనివర్సిటీలు ఉన్నాయి.

### యువతరంవైపే ప్రధాని దృష్టి

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల యువతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. నిరసనల సమయంలో విద్యార్థులు, యువతను ఉద్దేశించి సోషల్ మీడియా ద్వారా పలుమార్లు సందేశాలు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ యువత కోసం పలు కొత్త కార్యక్రమాల్ని ప్రకటించారు. ఉచిత ఆన్‌లైన్ కోచింగ్, ఏఐ స్కిల్లింగ్ ప్రోగ్రామ్, క్రీడల్లో యువత ప్రతిభను గుర్తించే కార్యక్రమం వంటి అంశాల్ని ప్రస్తావించారు.

### కేంద్ర మంత్రుల సోషల్ మీడియా పనితీరుపైనా సమీక్ష

ఇదే సమయంలో యువత, జెన్‌జీకి మరింత చేరువయ్యేందుకు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించుకోవాలని కేంద్ర మంత్రులకు ప్రభుత్వం సూచించింది. ప్రధాని అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో కేంద్ర మంత్రుల సోషల్ మీడియా పనితీరు, వారి పోస్టులకు వస్తున్న రీచ్‌పై చర్చ జరిగినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ రీచ్ ర్యాంకింగ్స్‌లో మోదీ అగ్రస్థానంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మంత్రుల సోషల్ మీడియా పోస్టులు ఎంత మందికి చేరుతున్నాయి, వాటి ద్వారా ఏ మేర ప్రజల్ని చేరుకోగలుగుతున్నారనే అంశాలపై సమావేశంలో సమీక్ష జరిగినట్లు సమాచారం. యువతకు ప్రభుత్వ సందేశాలు మరింత విస్తృతంగా చేరేలా మంత్రులు తమ సోషల్ మీడియా రీచ్ పెంచుకోవాలని కూడా సూచించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది

విద్యార్థులు, యువత భవిష్యత్తును గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేలా కాంగ్రెస్ సమగ్ర 'ఎడ్యుకేషన్ టు ఎంప్లాయ్‌మెంట్ రోడ్‌మ్యాప్' రూపొందించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. దిల్లీలని ఇందిరా భవన్?లో బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం ప్రారంభ ప్రసంగం సందర్భంగా ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశంలో కొత్త పాఠశాలలు ప్రారంభం కావాల్సి ఉంది. అవి కాకపోగా, ఇటీవల సంవత్సరాల్లో సుమారు 94వేల పాఠశాలలు మూతపడ్డాయి. యువత భవిష్యత్తును మెరుగుపరిచే విధానాల స్థానంలో విద్యా రంగంలో ప్రైవేటీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రైవేటీకరణ పెరగడంతో ఉన్నత విద్య ఖరీదైనదిగా మారుతోంది. సాధారణ కుటుంబాలకు ఉన్నత విద్య అందుబాటులో లేకుండా పోతోంది. విద్యా సంస్థల్లో ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తుల ప్రాబల్యం పెరుగుతోంది. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో సంస్థల స్వరూపాన్ని మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని ఖర్గే అన్నారు.

### 'పేపర్ లీకులు నియామకాల జాప్యం'

చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువతకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని ఖర్గే పేర్కొన్నారు. పేపర్ లీకులు, నియామక పరీక్షల్లో అక్రమాలు, ఉద్యోగ నియామకాల్లో జాప్యం కారణంగా నిరుద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా పేద, అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులే ఈ పరిణామాలతో ఎక్కువగా నష్టపోతున్నారని వ్యాఖ్యానించారు. యువతలో దేశవ్యాప్తంగా కనిపిస్తున్న ఆగ్రహం ఒక్కరోజులో పుట్టింది కాదని అన్నారు. వారి సమస్యలను వినడానికి ప్రభుత్వం ఎప్పుడూ తగినంత సమయం కేటాయించలేదని, సమస్యలను పరిష్కరించడానికి బదులుగా తాత్కాలిక చర్యలతో వాటిని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించిందని



విమర్శించారు. దీంతో యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. యువత సమస్యలను కాంగ్రెస్ తన రాజకీయ అజెండాలో చేర్చిందని ఖర్గే తెలిపారు. రాహుల్ గాంధీ ఛత్రోన్ కీ గూంజ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లోనూ విద్య, పరీక్షలకు సంబంధించిన సమస్యలపై సమగ్ర చర్చ జరగాలని కాంగ్రెస్ కోరిందన్నారు.

### రామాలయ విరాళాల అంశంపైనా ప్రశ్నలు

ఈ సందర్భంగా అయోధ్య రామాలయానికి సంబంధించిన విరాళాలపై వచ్చిన ఆరోపణలను కూడా ఖర్గే ప్రస్తావించారు. విరాళాల నిధుల దుర్వినియోగం లేదా చోరీ జరిగిందన్న ఆరోపణలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రధాని ప్రజలకు సమాధానం చెప్పాలని, క్షమాపణ చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఆర్థిక అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### చైనా చొరబాట్లపైనా ప్రశ్నలు

భారత్-చైనా సరిహద్దుల్లో చైనా చొరబాట్లకు సంబంధించిన వార్తలపైనా ఖర్గే స్పందించారు. జాతీయ భద్రతను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించకూడదని అన్నారు. అదే సమయంలో సరిహద్దుల పరిస్థితిపై ప్రజలు ప్రశ్నలు అడగకుండా జాతీయ భద్రత పేరుతో అడ్డుకోవడం కూడా సరికాదని వ్యాఖ్యానించారు. భారత సాయుధ దళాలపై తమకు అత్యంత గౌరవం ఉందని, అయితే సరిహద్దుల్లో వాస్తవ పరిస్థితి, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ప్రజలకు పారదర్శకంగా సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.

### రాజీవ్ గాంధీని గుర్తుచేసుకున్న ఖర్గే

స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తవుతున్నప్పటికీ కీలక రంగాల్లో పరిస్థితులు మెరుగుపడటానికి బదులుగా దిగజారు తున్నాయని ఖర్గే వ్యాఖ్యానించారు. మతపరమైన ఉద్రిక్తతలు, రేవడి సంస్కృతి రాజకీయాల మధ్య విద్య, ఉపాధి అంశాలు తీవ్రంగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆరోపించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్న ఖర్గే, భారీ మెజారిటీతో ప్రభుత్వం నడిపినప్పటికీ రాజీవ్ గాంధీ యువతను తన విధానాల కేంద్రంగా ఉంచారని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత అందుబాటు ధరల్లో విద్యను విస్తరించేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలే పేదలు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక పురోగతికి మార్గం చూపాయని పేర్కొన్నారు.

### కీలక నేతల హాజరు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి ఖర్గే అధ్యక్షత వహించారు. మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్ సహా పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. సీనియర్ నాయకులు అంబికా సోని, ముకుల్ వాస్నిక్, పీ చిదంబరం తదితర అగ్రనేతలు కూడా పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# ఏకంగా 600 మంది ఉద్యోగుల తొలగింపు

**న్యూఢిల్లీ :** ఔం డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ సంస్థలో తీసుకున్న చర్యలను మంత్రిత్వశాఖకు వివరించారు. పరీక్షల బృందాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించే చర్యల్లో భాగంగా సుమారు 600 మంది నిపుణులను తొలగించి, వారి స్థానంలో కొత్త నిపుణులను నియమించనున్నారు. ప్రశ్నపత్రాల్లో పొరపాట్లు, లోపాలు లేకుండా చూసేందుకు నాలుగు అంచెల తనిఖీ వ్యవస్థను తీసుకురానున్నారు. ఔంలో వచ్చే రెండు నుంచి మూడు వారాల్లో మరో 20-25 మంది అధికారులను నియమించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. భవిష్యత్‌లో మరిన్ని నియామకాలు చేపట్టే ప్రణాళికపైనా సమీక్ష నిర్వహించినట్లు పేర్కొంది. అంతేకాకుండా ఔం కార్యాలయాలను కొత్త భవనాలకు యుద్ధప్రాతిపదికన తరలించనున్నారు. కార్యాలయాల భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బందిని మోహరించనున్నారు. ప్రశ్నపత్రం లీకేజీ వివాదం, ఇటీవల యూజీసీ నెట్ పరీక్షల్లో తలెత్తిన సమస్యలపై కేంద్ర విద్యాశాఖ తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు, పరీక్షల నిర్వహణలో పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తడంతో ఔంలో సంస్కరణలకు ప్రభుత్వం చర్యలు



చేపట్టింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో పరీక్షల నిర్వహణకు అవసరమైన భద్రతా, మౌలిక సదుపాయాలను పటిష్టం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఇటీవల నెట్ జూన్ 2026 పరీక్షలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ సబ్జెక్టుల్లో పరీక్షలను మళ్లీ నిర్వహించాలని ఔం ప్రకటించింది. ఈ మూడు ప్రశ్నపత్రాల్లో వాస్తవపరమైన తప్పులు, టైపింగ్ పొరపాట్లు, అనువాద లోపాలు పెద్ద సంఖ్యలో ఉన్నట్లు నిపుణుల కమిటీ గుర్తించింది. దీంతో అవి న్యాయమైన, లోపరహిత పరీక్ష ప్రమాణాలకు అనుగుణంగా లేవని కమిటీ తేల్చింది. పరీక్షల నిర్వహణలో లోపాలపై చర్యల్లో భాగంగా జూలైలోనే 47 మంది ఔం అధికారుల సేవలను ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా మరో 600 మంది నిపుణులను తొలగించి కొత్త వారిని నియమించే ప్రక్రియ చేపట్టడంతో భారీ స్థాయిలో ప్రక్షాళన జరుగుతోంది.పరీక్షల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక చర్య చేపట్టింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అన్యాయ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు-2026ను పార్లమెంట్ ఇటీవల ముగిసిన వర్షాకాల సమావేశాల్లో ఆమోదించింది. పేపర్ లీకేజీ కేసుల్లో కఠిన శిక్షలు, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, నిర్ణీత గడువులో విచారణ వంటి నిబంధనలను ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. పేపర్ లీకేజీ, నిరసన చేస్తున్న విద్యార్థులపై జూలై 20న జరిగిన పోలీసు చర్యల నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో తీవ్ర గందరగోళం నెలకొన్న తర్వాత ఈ బిల్లుకు ఆమోదం లభించింది. మొత్తంగా ఔంలో చేపడుతున్న తాజా సంస్కరణలు పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రత, ప్రశ్నపత్రాల నాణ్యతను పెంచడమే లక్ష్యంగా సాగుతున్నాయి.

## సరుకు రవాణాకు భారీ ఊతం

దేశంలో రవాణా మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ, రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన నాలుగు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. వీటి మొత్తం అంచనా వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. అదే సమయంలో బిహార్‌లోని ముజఫర్‌పూర్-సీతామఢి-సోన్బర్సా మార్గాన్ని నాలుగు లేన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేసేందుకు మరో రూ.3,590.73 కోట్ల ప్రాజెక్టుకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కొత్తగా ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టులతో భారత రైల్వే నెట్‌వర్క్‌లో సుమారు 410 కిలోమీటర్ల మేర అదనపు లైన్లు అందుబాటులోకి రానున్నాయి. 2030-31 నాటికి ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బంగాల్? ఖరగ్‌పూర్ నుంచి ఒడిశాలోని భద్రక్ (రాణీతాల్) వరకు 173 కి.మీ. మేర నాలుగో లైన్ నిర్మించనున్నారు. భద్రక్-హరిదాస్‌పూర్ మధ్య 75 కి.మీ. మేర మరో నాలుగో లైన్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని గుమ్మిడిపూండి నుంచి తమిళనాడులోని గూడూరు వరకు 90 కి.మీ. మేర మూడో, నాలుగో లైన్లను నిర్మించనున్నారు. ఒడిశాలోని కటక్ నుంచి పరదీప్ (బడబంధ) వరకు 72 కి.మీ. మేర మూడో, నాలుగో లైన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ నాలుగు ప్రాజెక్టులు బంగాల్, ఒడిశా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిది జిల్లాలను కవర్ చేయనున్నాయి. సుమారు 6,448 గ్రామాలకు రైలు కనెక్టివిటీ మెరుగుపడనుంది. దాదాపు 60 లక్షల మంది ప్రజలు ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రయోజనం పొందుతారని కేంద్రం తెలిపింది.

### సరుకు రవాణాకు భారీ ఊతం

ఈ మార్గాలు బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంట్, ఇనుము-ఉక్కు, కంటైనర్లు, ఆటోమొబైల్స్, ఆహార ధాన్యాల వంటి సరుకుల రవాణాకు కీలకమైనవి. లైన్ల విస్తరణతో ఏటా 76 మిలియన్ టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని కేంద్రం అంచనా వేసింది. పర్యాటక రంగానికీ ఈ ప్రాజెక్టులు ఉపయోగపడనున్నాయి. కుల్డిహా వన్యప్రాణి అభయారణ్యం, భితర్‌కణిక జాతీయ ఉద్యానవనం, చంద్రభాగ, తలసరి-ఉదయ్‌పూర్, చాందీపూర్ బీచ్, పులికాట్ సరస్సు, నెలపట్టు పక్షుల అభయారణ్యం, లలిత్‌గిరి తదితర పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగుపడనుంది. రైల్వే పర్యావరణహిత, ఇంధన సామర్థ్యం కలిగిన రవాణా మార్గమని కేంద్రం తెలిపింది. ఈ ప్రాజెక్టుల వల్ల ఏటా సుమారు 13 కోట్ల లీటర్ల చమురు దిగుమతి తగ్గడంతో పాటు 65 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని అంచనా వేసింది. ఇది సుమారు 2.60 కోట్ల చెట్లను నాటినంత ప్రయోజనంతో సమానమని పేర్కొంది.

### బిహార్‌లో ఎన్‌హెచ్-22 విస్తరణ

ఇక బిహార్‌లో ముజఫర్‌పూర్-సీతామఢి-సోన్బర్సా మధ్య 82.578 కి.మీ. పొడవైన ఎన్‌హెచ్-22ను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్?ఏఎం)లో చేపట్టే ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.3,590.73 కోట్లు. ఈ రహదారి భారత్-నేపాల్ సరిహద్దులోని సోన్బర్సాను ముజఫర్‌పూర్‌లోని ఎన్‌హెచ్-27తో అనుసంధానించనుంది. దీంతో ముజఫర్‌పూర్, బరౌనీ వంటి ఆర్థిక కేంద్రాలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు గంగానది పరివాహక ప్రాంతంలోని సరుకు రవాణా కేంద్రాలకు అనుసంధానం బలోపేతం కానుంది. నేపాల్ సరిహద్దులోని భిఠామోర్ ల్యాండ్ పోర్టు ద్వారా ప్రయాణికులు, సరుకుల రాకపోకలకు కూడా ఈ రహదారి కీలకం కానుంది.

### ఏడు వంతెనలు- మూడు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు

ప్రాజెక్టులో ఏడు ప్రధాన వంతెనలు, మూడు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, రెండు ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. వీటిలో బాగ్మతీ నదిపై 340 మీటర్ల పొడవైన ప్రధాన వంతెన కూడా ఉంది. ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు 1,170 మీటర్లు, 270 మీటర్ల పొడవైన రెండు ఫ్లైఓవర్లు నిర్మించనున్నారు. ముజఫర్‌పూర్, ముక్సుద్‌పూర్, రున్నీ సైద్‌పూర్, తుమ్మా, డుమ్రా, భూతాహీ, సోన్బర్సా వంటి జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించి.. సురక్షితమైన, వేగవంతమైన రాకపోకలకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని కేంద్రం తెలిపింది.

## పీఎం కేర్స్ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేయాలి

పీఎం కేర్స్ నిధులపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు పీఎం కేర్స్ ఫండ్‌లోని నిధులను వినియోగించాలని డిమాండ్ చేశారు. తాను నిజంగానే కేర్ తీసుకుంటున్నానని ప్రధాని నరేంద్ర మోదీ నిరూపించుకోవాలని అన్నారు. పాఠశాలలకు వెళ్లేందుకు సరైన రోడ్లు, తరగతి గదుల్లో బెంచీలు, తాగునీరు వంటి కనీస సదుపాయాల కోసం దేశంలోని పిల్లలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పీఎం కేర్స్ ఫండ్‌లో వేల కోట్ల రూపాయలు ఉన్నప్పుడు వాటిని పాఠశాలల అభివృద్ధికి ఎందుకు ఉపయోగించకూడదని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'తాజా ఆడిట్ నివేదిక ప్రకారం, 2025 మార్చి 31 నాటికి పీఎం కేర్స్ ఫండ్? మొత్తం నిల్వ రూ.8,452 కోట్లుగా ఉంది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ.7,173 కోట్లుగా ఉంది. పాఠశాలలకు వెళ్లేందుకు సరైన రోడ్లు, తరగతి గదుల్లో బెంచీలు, తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త పాఠశాలల కోసం ఈ నిధులను ఎందుకు ఉపయోగించడం లేదు? ఒక మంచి మౌలిక వసతులతో కూడిన మోడల్ స్కూల్ నిర్మాణానికి సుమారు రూ.8 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తే, రూ.8,500 కోట్లతో వెయ్యికి పైగా హైటెక్ పాఠశాలలను నిర్మించే అవకాశం ఉంది. కానీ అలా జరగడం లేదు. ఇటువంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు' అని దీప్కే ప్రశ్నించారు.

### గ్రామీణ పాఠశాలల్లో దుస్థితి

మహారాష్ట్రలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల తాను సందర్శించిన పాఠశాలల్లో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని దీప్కే ఆరోపించారు. కనీస సౌకర్యాలు ఎందుకు లేవని అధికారులను ప్రశ్నించగా, నిధుల కొరత ఉందని సమాధానం ఇచ్చారని తెలిపారు. ఒకవైపు పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు నిధులు లేవని అధికారులు చెబుతుండగా, మరోవైపు పీఎం కేర్స్ ఫండ్‌లో వేల కోట్ల రూపాయలు ఉన్నాయని ఆయన అన్నారు. ఆ నిధులను పిల్లల విద్య కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మరో పోస్ట్?లో గ్రామీణ పాఠశాలల దుస్థితిని చూపించేలా మురికిగా ఉన్న మరుగుదొడ్డి, శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం ఫొటోలను కూడా దీప్కే సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. పీఎం కేర్స్ నిధులను మంచి పనికి ఉపయోగించవచ్చు అంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీఎం కేర్స్ నిధులను ప్రజల కోసం, ముఖ్యంగా పేద పిల్లల విద్య, పాఠశాలల అభివృద్ధి కోసం ఉపయోగించాలని దీప్కే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. పిల్లలు మంచి పాఠశాలలు, మెరుగైన సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని, అందుబాటులో ఉన్న నిధులను వారి భవిష్యత్తు కోసం వినియోగించాలని అన్నారు. ప్రధాని నిజంగా పిల్లల గురించి పట్టించుకుంటున్నారని చూపించాలని వ్యాఖ్యానించారు. తాజా ఆడిట్ నివేదిక ప్రకారం, పీఎం కేర్స్ ఫండ్‌లోని మొత్తం రూ.8,452 కోట్లలో సుమారు రూ.7,846 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉన్నాయని, మరో రూ.605 కోట్లు సేవింగ్స్ బ్యాంక్ ఖాతాల్లో ఉన్నాయని వెల్లడైంది.

## 2027 ఎన్నికలే లక్ష్యం..

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో పూర్వ వైభవాన్ని సంతరించుకునే దిశగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి తన వ్యూహాలకు పదును పెట్టారు. 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, గతంలో 2007లో తనకు చారిత్రక విజయాన్ని అందించిన "దళిత-బ్రాహ్మణ" సామాజిక సమీకరణాన్ని ఆమె తిరిగి తెరపైకి తెస్తున్నారు. వరుస ఓటములతో కుదేలైన పార్టీని గట్టెక్కించేందుకు ఈ పాత ఫార్ములానే సరైన మార్గమని ఆమె విశ్వసిస్తున్నారు.

ఈ వ్యూహంలో భాగంగా, పార్టీలో కీలక నేత, తన అత్యంత సన్నిహితుడైన సతీశ్ చంద్ర మిశ్రాకు మాయావతి అదనపు బాధ్యతలు అప్పగించారు. బీఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయన, ఇకపై పార్టీకి సంబంధించిన లీగల్, మీడియా విభాగాలకు కూడా నేతృత్వం వహించనున్నారు. అలాగే, కేంద్రం ఎన్నికల సంఘానికి సంబంధించిన వ్యవహారాలను సైతం ఆయనే పర్యవేక్షిస్తారని మాయావతి ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో మిశ్రా పాత్ర అత్యంత కీలకం కానుందని ఆమె స్పష్టం చేశారు.

RNI:APTEL/2023/87729
ప్రశ్నించడం అందరి హక్కు...
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily
గురువారం 20 ఆగస్టు 2026

## సంపాదకీయం

# జయహో బీసీ


ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో సామాజిక న్యాయం దిశగా మరోసారి చారిత్రాత్మక అడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం, స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేషన్లను గణనీయంగా పెంచేందుకు ఆమోదం తెలిపింది. గ్రామీణ స్థానిక సంస్థల్లో (ఆర్‌ఎల్‌బీలు) బీసీలకు 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో (యూఎల్‌బీలు) 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నది కేబినెట్ నిర్ణయం. ప్రస్తుతమున్న 24.15 శాతంనుంచి ఇది భారీ పెరుగుదల. ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తూ శాసనసభలో ముఖ్యమంత్రి నాయుడు మాట్లాడినప్పుడు, సభ మొత్తం "జయహో బీసీ" నినాదాలతో మార్మోగింది. 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన కీలక హామీలలో ఇదొకటి. దాన్నిప్పుడు వాస్తవరూపంలోకి తెచ్చిన కూటమి ప్రభుత్వాన్ని హర్షించక తప్పదు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఎలాంటి మార్పూ ఉండదని, అవి యథాతథంగా కొనసాగుతాయని కేబినెట్ స్పష్టం చేయడం, ఈ నిర్ణయం ఇతర సామాజిక వర్గాల హక్కులకు భంగం కలిగించకుండా, కేవలం బీసీలకు అదనపు ప్రాతినిధ్యం కల్పించే దిశగానే రూపొందించారన్నది స్పష్టం. దీంతోపాటు, పట్టణ స్థానిక సంస్థల్లో మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లను ఇకపై ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. ఇది స్థానిక పరిపాలనలో ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేసే చర్య అనడానికి ఏమాత్రం సందేహాలు అక్కర్లేదు.

బీసీల సాధికారత దిశగా చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం కొత్తది కాదు, ఇది దశాబ్దాల నాటి స్థిరమైన రాజకీయ నిబద్ధతకు కొనసాగింపు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే విధానాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు హయాంలోనేనని నాయుడు గుర్తు చేసుకున్నారు. అనంతరం తన సొంత పాలనా కాలంలో పంచాయతీరాజ్ చట్టం కింద ఈ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచినట్టు చెప్పుకొచ్చారు. బీసీలు రాష్ట్ర జనాభాలో 50.42 శాతం ఉన్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సంప్రదాయ కళాకారుల రంగాలకు వారు అందిస్తున్న తోడ్పాటు అమూల్యమని నాయుడు కొనియాడారు. "బీసీలు వెనుకబడినవారు కాదు.. తగిన అవకాశాలు దక్కకపోవడం వల్లే వెనుకంజలో ఉండిపోయారు" అని నాయుడు స్పష్టం చేసిన తీరు.. ఇది కేవలం రాజకీయ ప్రకటన మాత్రమే కాదు, రిజర్వేషన్ల వెనుక ఉన్న సైద్ధాంతిక దృక్పథాన్ని ప్రతిబింబించేదే. బీసీ కమ్యూనిటీల సంప్రదాయ నైపుణ్యాలను ఆధునిక సాంకేతికతతో మిళితంచేసి, వారిని అంతర్జాతీయ మార్కెట్లలో మరింత చురుగ్గా భాగస్వాములను చేయాలని, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను నైపుణ్య కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వం లక్ష్యం. విద్య, నైపుణ్యం, ఉద్యోగం, వ్యవస్థాపకత, రాజకీయ ప్రాతినిధ్యం -ఈ ఐదు అంశాల్లో బీసీలకు మెరుగైన అవకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ విస్తృత దార్శనికత! జీవన ప్రమాణాల మెరుగుదల, ఆర్థిక అసమానతల తగ్గింపు, సామాజిక పురోగతివంటి ప్రమాణాలతో అభివృద్ధిని కొలవాలన్న ప్రభుత్వ దృక్పథం, రిజర్వేషన్లను కేవలం రాజకీయ సాధనంగా కాకుండా, సమగ్ర సాధికారతా సాధనంగా చూస్తున్నట్టు స్పష్టం చేస్తోంది.

ఈ నిర్ణయం అమలుకు అవసరమైన పరిపాలనా సంస్కరణలను కూడా ప్రభుత్వం సమాంతరంగా చేపట్టడం గమనార్హం. రాష్ట్రంలో జిల్లా పరిషత్‌ల సంఖ్యను ప్రస్తుతమున్న 13నుంచి 28కి పెంచాలని కేబినెట్ నిర్ణయించింది. ఇటీవల చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణకు అనుగుణంగా కొత్త జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేసేందుకూ సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయడం, కేంద్రంనుంచి రావాల్సిన నిధులు స్థానిక సంస్థలకు సజావుగా అందేలా చూడటం కూడా ఈ నిర్ణయాల వెనుక ఉన్న ఆచరణాత్మక ఆలోచనగా కనిపిస్తోంది. ఎందుకంటే, స్థానిక సంస్థల ఎన్నికలు జాప్యం కావడంవల్ల కేంద్ర నిధుల విడుదలలో జాప్యం జరిగే అవకాశం ఉంటుంది. ఇది గ్రామీణ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అందుకే, రిజర్వేషన్ల పెంపుతోపాటు ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా, స్థానిక పాలనా వ్యవస్థను సత్వరమే క్రియాశీలం చేయాలన్న ప్రభుత్వ చిత్తశుద్ధిని ఈ నిర్ణయాలు ప్రతిబింబిస్తున్నాయి. మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ల ప్రత్యక్ష ఎన్నిక విధానం కూడా, స్థానిక పరిపాలనలో పార్టీ అంతర్గత రాజకీయాలకు బదులు, ప్రజల నేరుగా ఎన్నుకునే హక్కుకు ప్రాధాన్యమివ్వడం జవాబుదారీతనాన్ని పెంచే చర్యే.

మొత్తంమీద చూస్తే, బీసీ రిజర్వేషన్ల పెంపు అనేది కేవలం ఒక సంఖ్యాపరమైన మార్పు కాదు.. సామాజిక న్యాయం దిశగా, రాజకీయ అధికారంలో సమాన భాగస్వామ్యం దిశగా నిర్ణయాత్మక ముందడుగు. 34 శాతం రిజర్వేషన్ అంటే కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, అది నిర్ణయాధికారంలో వాటా, సమాజంలో సముచిత గుర్తింపు అని నాయుడు అభివర్ణించడం ఇందుకు నిదర్శనం. అంతకుముందు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను నామమాత్రంగా మార్చి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని నాయుడు విమర్శించడం, ప్రస్తుత నిర్ణయం ద్వారా ఆ లోటును పూడ్చాలన్న సంకల్పాన్ని స్పష్టం చేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కేవలం మాటలకే పరిమితం చేయకుండా, నిర్దిష్ట కాలవ్యవధిలో కేబినెట్ నిర్ణయం ద్వారా ఆచరణలో పెట్టడం, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనానికి నిదర్శనం. బీసీ సముదాయాలు రాష్ట్ర జనాభాలో సగానికిపైగా ఉన్న నేపథ్యంలో, స్థానిక పాలనలో వారికి తగిన ప్రాతినిధ్యం లభించడం, గ్రామీణ, పట్టణాభివృద్ధి ప్రణాళికల్లో వారి గొంతుక మరింత బలంగా వినిపించేందుకు దోహదపడుతుంది. రాజ్యాంగపరమైన, న్యాయపరమైన హద్దుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం స్పష్టం చేయడం, భవిష్యత్తులో ఈ రిజర్వేషన్లు న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కోకుండా స్థిరంగా కొనసాగే అవకాశాన్ని పెంచుతుంది. మొత్తంగా, ఈ నిర్ణయం రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయడమే కాకుండా, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేసి, గ్రామీణ, పట్టణ పాలనను మరింత ప్రజాస్వామ్యబద్ధంగా, జవాబుదారీగా తీర్చిదిద్దే దిశగా ఒక కీలక ముందడుగుగా చరిత్రలో నిలిచిపోనుంది. చారిత్రక నిర్ణయమైన సామాజిక న్యాయాన్ని మాటలనుంచి చేతల్లోకి తెచ్చిన కూటమి ప్రభుత్వానికి 'జయహో' చెప్పక తప్పదు!

## పనికొచ్చే పలుకు



# వెతికితే దొరికేది కాదు విల్‌పవర్

క్రమశిక్షణ -బయటినుంచి తెచ్చుకునేది కాదు, మనలోనే దాగివున్న శక్తి. దాన్ని బయటకు తేవాలంటే సరైన శరీర పరిస్థితులు అవసరం. చాలామంది "నాకు విల్‌పవర్ లేదు" అని నిందించుకుంటూ ఉంటారు. కానీ నిజం చెప్పాలంటే సమస్య మనసులో కాదు, శరీరంలోనే ఉంది. మంచి నిద్ర, బలమైన కండరాలు, రక్తంలో సమతుల చక్కెరస్థాయిలు, ప్రశాంతమైన నాడీ వ్యవస్థ -ఇవి సరిగ్గా ఉంటేనే మనసూ క్రమశిక్షణను అనుసరిస్తుంది.

ఈ సూత్రం వెనుక ఉన్న శాస్త్రీయ కారణం అర్థం చేసుకోవడం ముఖ్యం. నిద్ర సరిపోకపోతే మెదడులోని ప్రిఫ్రంటల్ కార్టెక్స్ (నిర్ణయాలు తీసుకునే భాగం) బలహీనపడుతుంది. దీంతో ఆత్మనియంత్రణ కష్టమవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఒడిదొడుకులకు గురైతే, మూడ్ స్వింగ్స్, అలసట, తీవ్రమైన ఆకలి కోరికలు వస్తాయి. ఇలాంటి స్థితిలో "నో" చెప్పే శక్తి తగ్గిపోతుంది. నాడీ వ్యవస్థ నిరంతరం ఒత్తిడిలో ఉంటే, శరీరం 'ఫైట్ ఆర్ ఫ్లైట్' మోడ్‌లోనే ఉండిపోతుంది. దీర్ఘకాలిక ఆలోచన, ప్రణాళిక వేసుకునే సామర్థ్యం దెబ్బతింటుంది. అంటే, మీరు ఎంత గట్టిగా "నేను క్రమశిక్షణగా ఉంటాను" అని నిర్ణయించుకున్నా, శరీరం సహకరించకపోతే నిర్ణయం నిలబడదు.

దీన్ని వేరే కోణంలో చూస్తే -క్రమశిక్షణ అనేది కేవలం మానసిక పోరాటం కాదు, అది జీవక్రియ (మెటబాలిక్) పరిస్థితుల ఫలితం. అమెరికన్ వ్యాపారవేత్త, రచయిత జిమ్ రోన్ ఒకసారి ఇలా అన్నాడు: *Discipline is the bridge between goals and accomplishment.* అంటే, లక్ష్యాలకు, సాధనకు మధ్య ఉన్న వారధి క్రమశిక్షణే. కానీ ఈ వారధిని నిర్మించాలంటే, ముందు దాని పునాది -శరీర ఆరోగ్యం పటిష్టంగా ఉండాలి. బలహీనమైన పునాదిపై ఎంత గొప్ప వారధి కట్టాలనుకున్నా అది కూలిపోక తప్పదు.

మన తెలుగు సాహిత్యంలోనూ శరీర-మనసుల అనుసంధానాన్ని గురించి పెద్దలు చెప్పిన మాటలున్నాయి. "శరీరమాద్యం ఖలు ధర్మసాధనం" అనే సంస్కృత సూక్తి తెలుగులోనూ ప్రాచుర్యం పొందింది. అంటే, ఏ ధర్మాన్ని ఆచరించాలన్నా, ఏ లక్ష్యాన్ని సాధించాలన్నా, ముందు శరీరమే ప్రధాన సాధనం అని అర్థం. ఆరోగ్యంలేని శరీరంతో ఎంతటి సంకల్పబలం ఉన్నా అది వాస్తవరూపం దాల్చదు.

ఇప్పుడు మనం ఈ సూత్రాన్ని నిత్యజీవితంలో ఎలా అన్వయించుకోవచ్చో చూద్దాం. ముందుగా, నిద్రను ఒక ఐచ్ఛికాంశంగా కాకుండా, తప్పనిసరి పెట్టుబడిగా చూడండి. రోజుకు 7-8 గంటలు నిద్రపోతే ఆత్మనియంత్రణ శక్తిని పెంచుతుంది. రెండోది, కండరాలను బలోపేతం చేసే వ్యాయామం చేయండి. వెయిట్ ట్రైనింగ్ కేవలం శరీరాన్నే కాదు, మానసిక స్థైర్యాన్నీ పెంచుతుంది. మూడోది, తరచూ చిన్న చిన్న భోజనాలు తీసుకుంటూ రక్తంలో చక్కెరస్థాయిలను స్థిరంగా ఉంచుకోండి. తీపి పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్‌ను తగ్గించండి. నాలుగోది, లోతైన శ్వాస వ్యాయామాలు, ధ్యానం ద్వారా నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచుకోండి.

గుర్తుంచుకోండి -క్రమశిక్షణ కోసం మిమ్మల్ని మీరు నిందించుకోవడం మానేయండి. బదులుగా, మీ శరీరాన్ని అర్థం చేసుకుని, దానికి కావాల్సిన మద్దతు ఇవ్వండి. మీ శరీరం ఆరోగ్యంగా, సమతుల్యంగా ఉన్నప్పుడు, క్రమశిక్షణ అనేది పోరాటం కాదు, అది సహజంగా ప్రవహించే ఒక లక్షణంగా మారుతుంది.

# తాలిబన్ దోస్తీకి ఇరాన్ అడ్డు!



అమెరికా బలగాలు 2001లో తరిమికొట్టిన తర్వాత, తాలిబన్ రెండోసారి అఫ్గానిస్తాన్‌ను హస్తగతం చేసుకుని భారత స్వాతంత్ర్య దినోత్సవం నాడు (ఆగస్టు 15) ఐదేళ్లు పూర్తి చేసుకుంది. 1996లో పాకిస్తాన్ క్రియాశీల మద్దతుతో కాబూల్‌ను తొలిసారి స్వాధీనం చేసుకున్న తాలిబన్‌కు, అప్పట్లో సౌదీ అరేబియా, యూఏఈలు మాత్రమే గుర్తింపు ఇచ్చాయి. అహ్మద్ షా మసూద్ నేతృత్వంలోని నార్తర్న్ అలయెన్స్‌కు సైనిక, రాజకీయ మద్దతు ఇస్తూ భారత్, ఇరాన్ తాలిబన్ పెరుగుదలను వ్యతిరేకించాయి. 20 ఏళ్ల అమెరికా సైనిక ఉనికి తర్వాత, 2020 ఫిబ్రవరిలో దోహాలో తాలిబన్‌తో షరతులతో కూడిన శాంతి ఒప్పందంపై ట్రంప్ తొలి పాలనా కాలంలో సంతకం జరిగింది. బలగాల ఉపసంహరణను బైడెన్ హడావిడిగా అమలు చేయడంతో, అష్రఫ్ ఘనీ ప్రభుత్వానికి ప్రజా మద్దతు వేగంగా కుప్పకూలింది, 2021 ఆగస్టు 15న తాలిబన్ మళ్లీ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఐదేళ్ల తర్వాత, తాలిబన్ పాలనలో అఫ్గానిస్తాన్ దేశీయంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. ఆంక్షలు, అంతర్జాతీయ బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి బహిష్కరణ కారణంగా ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతోంది. 2025 అక్టోబర్ నుంచి పాకిస్తాన్‌తో కీలక సరిహద్దు మార్గాలు మూసుకుపోగా, ఫిబ్రవరి 2026 నుంచి బహిరంగ ఘర్షణలతో పరిస్థితి మరింత దిగజారింది. పాకిస్తాన్ వైమానిక దాడుల్లో దాదాపు 500మంది పౌరులు మరణించారు. ఫిబ్రవరి 28 నుంచి కొనసాగుతున్న ఇరాన్ యుద్ధం, ఇరాన్ మీదుగా అఫ్గానిస్తాన్ కమ్యూనికేషన్ మార్గాలనూ దెబ్బతీసింది. విదేశీ మానవతా, అభివృద్ధి సాయం 2020లో 400 కోట్ల డాలర్ల నుంచి 2025లో 120 కోట్ల డాలర్లకు పడిపోయింది. ఇరాన్, పాక్‌నుంచి తిరిగి పంపిన 40 లక్షలకుపైగా శరణార్థులు మొత్తం జనాభాలో 10 శాతం అదనపు భారంగా మారారు.

అయితే, ఆర్థిక, వ్యూహాత్మక సవాళ్లు ఉన్నప్పటికీ, దశాబ్దాల ఉగ్రవాదం అనంతరం తాలిబన్ స్థిరత్వాన్ని, దేశీయ శాంతిని నెలకొల్పగలిగిందని 'ది ఎకనామిస్ట్' పత్రిక విశ్లేషిస్తోంది. తమ మొదటి పాలనా కాలం (1996-2001)తో పోలిస్తే ఇప్పుడు "ఆధునిక రాజ్యాన్ని" మెరుగ్గా నడుపుతున్నారని అది పేర్కొంది -ఘనీ పాలనలో పనిచేసిన సివిల్ సర్వెంట్లలో చాలామంది తొలగించబడకుండా కొనసాగడం, పరిపాలనా కొనసాగింపునకు ఒక కారణం. అయితే, తాలిబన్ ప్రధాన దేశీయ సమస్య మహిళలపట్ల వారి సిద్ధాంతపరమైన వైఖరి నుంచే ఉద్భవిస్తోంది. మహిళలు స్వతంత్రంగా వ్యవహరించడం, ప్రయాణించడం, చదువుకోవడం, పనిచేయడం వంటి హక్కులను నిరాకరిస్తూ 160కి పైగా డిక్రీలు జారీ చేశారు. ఐరాస మహిళా విభాగం 5వేలమంది అఫ్గాన్లను సర్వే చేసిన ఇటీవలి నివేదిక ప్రకారం, 2021 ఆగస్టుకు ముందుతో పోలిస్తే తమ పరిస్థితి దిగజారిందని 55 శాతం పురుషులు, 65 శాతం మహిళలు భావిస్తున్నారు. మహిళలు వైద్యులుగా చదువుకునే అవకాశం లేకపోవడంతో మహిళా వైద్యుల కొరత పెరిగి, మహిళలకు వైద్య సదుపాయాల లభ్యత తగ్గుతోంది. 12 ఏళ్లు దాటిన బాలికలు పాఠశాలకు వెళ్లడంపై నిషేధం, వారి భవిష్యత్తును మరింత అంధకారంలోకి నెట్టేస్తోందని యునెస్కో పేర్కొంది. జులైలో షియా, తాజిక్ జనాభా అధికంగా ఉన్న హెరాత్‌లో "విద్య, పని, స్వేచ్ఛ" నినాదాలతో నిరసనలు చెలరేగాయి. తాలిబన్ ప్రభుత్వం ఏకశిలా సదృశం కాదు, అనేక వర్గాలున్నా, కాందహార్ కేంద్రంగా ఉన్న సుప్రీం లీడర్ షేక్ హైబతుల్లా అఖుంద్జాదా అధికారాన్ని కేంద్రీకృతం చేసుకున్నారు. మైనింగ్ నుంచి వచ్చే అనధికారిక ఆదాయంతో 8వేలమంది విధేయులైన బలగాన్ని నిర్మించుకున్నారు. దీంతో సమీప భవిష్యత్తులో పాలనలో సరళీకరణ జరిగే అవకాశం తక్కువగానే కనిపిస్తోంది.

భూపరివేష్టిత దేశంగా, తన ఇరుగుపొరుగు దేశాలైన ఇరాన్, పాకిస్తాన్‌లతో అఫ్గానిస్తాన్ సంబంధాలు అత్యంత కీలకం. తాలిబన్ మొదటి పాలనా కాలంలో షియా హజారాలపై దురాగతాలు, కొందరు ఇరాన్ దౌత్యవేత్తల హత్యలు, నార్తర్న్ అలయెన్స్‌కు ఇరాన్ మద్దతు ఇచ్చిన చరిత్ర ఇరాన్‌తో సంబంధాలను దెబ్బతీశాయి, రెండు దేశాలు దాదాపు యుద్ధానికి దిగే పరిస్థితి కూడా వచ్చింది. అమెరికా బలగాల ఉపసంహరణ అనంతరం, ఉగ్రవాద సంస్థ ఐఎస్-కేపీని అణచివేయడంలో ఇరు దేశాల ప్రయోజనాలు ఏకమయ్యాయి. పాకిస్తాన్‌తో సంబంధాలు దెబ్బతిన్న తర్వాత అఫ్గానిస్తాన్‌కు వాణిజ్యం, సరఫరాలకు ఇరాన్ మార్గం కల్పించింది. తాలిబన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించకుండానే ఇరాన్ చురుకైన దౌత్య సంబంధాలను కొనసాగిస్తోంది. భారత్-తాలిబన్ సంబంధాలు కూడా ఇలాంటి చక్రాన్నే అనుసరించాయి. తాలిబన్ మొదటి పాలనా కాలంలో ఐసీ-814 హైజాకింగ్‌లో వారి పాత్ర, 2008లో కాబూల్‌లోని భారత రాయబార కార్యాలయంపై ప్రాణాంతక దాడి, భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న ఐఎస్ఐ-ప్రేరేపిత సంస్థల ఉగ్రవాద శిక్షణా శిబిరాల గురించి భారత్ ఆందోళన చెందింది. అమెరికా, దాని మిత్రదేశాలు తాలిబన్‌ను తరిమికొట్టి అఫ్గానిస్తాన్‌ను ఆక్రమించినప్పుడు భారత్ ఊపిరి పీల్చుకుంది. అయితే, తాలిబన్ 2.0, డ్యూరాండ్ రేఖపై పాకిస్తాన్‌తో అఫ్గానిస్తాన్ చారిత్రక ఉద్రిక్తతను పునరుద్ధరించింది. ఈ కృత్రిమ సరిహద్దు రెండు దేశాల పష్తూన్ తెగలను వేరు చేస్తుంది. పాకిస్తాన్ భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకునే తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్తాన్ (టీటీపీ) ఫైటర్లకు అఫ్గానిస్తాన్ ఆశ్రయం కల్పించడం ప్రధాన చికాకుగా మారింది.

ఈ పరిణామం భారత్‌ను తాలిబన్‌వైపు మళ్లించింది.. "శత్రువుకు శత్రువు మిత్రుడు కావచ్చు" అన్న సూత్రాన్ని ధృవీకరిస్తూ. తాలిబన్ అనుసరించే దేవబందీ ఇస్లాం 1867లో భారత్‌లోనే రూపొందింది. 1967నాటికి ప్రపంచవ్యాప్తంగా 8,000 దేవబందీ పాఠశాలలు ఏర్పడ్డాయి. తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్‌ఖాన్ ముత్తాకీ 2025 నవంబర్‌లో తన తొలి భారత పర్యటనలో దేవబంద్ సెమినరీని సందర్శించడం ఇందుకు నిదర్శనం. తాలిబన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించకుండానే భారత్ ఇప్పుడు మానవతా, ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. 2026-27 బడ్జెట్‌లో అఫ్గానిస్తాన్ కోసం రూ.150 కోట్లు కేటాయించింది. గత ఏడాదిగా ఢిల్లీ-కాబూల్ మధ్య ఉన్నత స్థాయి దౌత్య మార్పిడులు గణనీయంగా పెరిగాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఇటీవల వెల్లడించారు. కాబూల్‌లోని తన సాంకేతిక మిషన్‌ను పూర్తిస్థాయి రాయబార కార్యాలయంగా భారత్ 2025 అక్టోబర్‌లో అప్‌గ్రేడ్ చేయగా, జనవరి 2026లో తాలిబన్ నియమించిన తొలి దౌత్యవేత్త నూర్ అహ్మద్ నూర్ ఢిల్లీలోని అఫ్గాన్ రాయబార కార్యాలయ బాధ్యతలు స్వీకరించారు - 2021 తర్వాత భారత్‌కు తాలిబన్ పంపిన తొలి దౌత్యవేత్త ఇదే. జమ్మూ కశ్మీర్‌పై భారత సార్వభౌమత్వానికి మద్దతుగా తాలిబన్ సంయుక్త ప్రకటనలో పేర్కొనడం గమనార్హం. అయితే, ఇరాన్ యుద్ధం కారణంగా ఇరాన్‌లోని చాబహార్ పోర్టు ద్వారా అఫ్గానిస్తాన్, మధ్య ఆసియాకు కొత్త అనుసంధానతను సృష్టించాలన్న భారత పెట్టుబడులకు అంతరాయం ఏర్పడింది. గల్ఫ్‌లో అమెరికా-ఇజ్రాయెల్ అక్షం వైపు భారత్ మొగ్గు చూపడం, భారత వ్యూహాత్మక విశ్వసనీయతపై ఇరాన్‌కు సందేహాలు కలిగించే అవకాశం ఉంది. అందుకే, పాకిస్తాన్ ప్రాంతీయ పాత్రను, విస్తరిస్తున్న చైనా ప్రభావాన్ని సమతుల్యం చేసుకోవడానికి కొత్త భారత్-తాలిబన్ సంబంధాలు కీలకమే అయినా, ఇరాన్ సహకారం లేకుండా అది సాధ్యం కాదు. సార్క్ సభ్యదేశంగా అఫ్గానిస్తాన్ ప్రాంతీయ స్థిరత్వానికి, ఉగ్రవాద నిరోధానికి కీలకంగా కొనసాగుతూనే ఉంటుంది. మానవ హక్కులను విస్మరించే మెజారిటేరియన్ దృక్పథం కంటే, లౌకిక, ఉదారవాద భారత్ ఈ నిమగ్నతను మరింత సమర్థంగా కొనసాగించగలదు. ■




మీ ఆర్థిక ఎదుగుదలలో 80శాతం ప్రయోజనం.. మీరు తీసుకునే 20శాతం కీలక నిర్ణయాలు, అలవాట్ల నుంచే వస్తుంది. అందుకే స్థిరంగా పెట్టుబడి పెట్టడం, ఆదాయం పెంచుకోవడం, అప్పులు తగ్గించుకోవడం లాంటి కొన్ని ముఖ్యమైన అలవాట్లను గుర్తించి, వాటిపైనే పూర్తిగా దృష్టి పెట్టండి. అన్నింటినీ ఒకేసారి మార్చడానికి బదులు.. ఈ కొన్నింటిని పక్కాగా పాటిస్తే చాలు గొప్ప ఫలితాలు సాధించవచ్చు. ఆర్థిక ఎదుగుదలకు ఇవి అత్యంత ముఖ్యం. అన్నీ కాదు, అవసరమైనవి చేయండి - అదే మిమ్మల్ని ఆర్థిక స్వేచ్ఛకు చేరుస్తుంది.

-మహాదేవ

## వింతల్లో వింతలు

# మనిషా.. యంత్రమా?



మనిషి-యంత్రం మధ్య అంతరాన్ని చెరిపేయాలన్న లక్ష్యంతో చైనా స్టార్టప్ 'ఏహెడ్‌ఫామ్' రూపొందించిన 'ఆరిజిన్ ఎం1' రోబో తల, చూసేవారికి వెన్నులో వణుకు పుట్టిస్తోంది. కొలంబియా వర్సిటీలో శిక్షణ పొందిన ఇంజినీర్ యుహాంగ్ హూ 2024లో స్థాపించిన ఈ సంస్థ, మానవ సూక్ష్మ హావభావాలను అనుకరించే రోబో తలను ఆవిష్కరించింది. సిలికాన్ చర్మం కింద 25నుంచి 42 అల్ట్రా-సైలెంట్ మైక్రో మోటార్లు కృత్రిమ కండరాలను నియంత్రిస్తూ, హావభావాలను పునఃసృష్టిస్తాయి. కనుపాపల్లో దాచిన కెమెరాలు పరిసరాలను స్కాన్ చేయగా, మైక్రోఫోన్లు, స్పీకర్లు వాయిస్ ఇంటరాక్షన్‌ను సాధ్యం చేస్తాయి. అత్యాధునిక వెర్షన్ ధర ఏకంగా 1.5 లక్షల డాలర్లు (సుమారు రూ.1.3 కోట్లు). ప్రస్తుతానికి డెస్క్‌పై పెట్టుకుని చూసుకునే ఖరీదైన ఆట వస్తువే అయినా, భవిష్యత్తులో లిప్-సింకింగ్‌ను జోడించి, పెద్ద భాషా నమూనాలతో అనుసంధానం చేయాలని, మీరు ఏం మాట్లాడారో మాత్రమే కాదు, ఎలా మాట్లాడారో కూడా అర్థం చేసుకుని స్పందించేలా తీర్చిదిద్దాలని కంపెనీ యోచిస్తోంది.

# లంకను కూల్చేసి.. 165 రన్స్ తేడాతో గెలుపు

**మొత్తం10 వికెట్లతో చెలరేగిన సుతార్**

**600వ భారత్ జయకేతనం**

గాలె: తమ టెస్టు క్రికెట్‌లో 600వ మ్యాచ్‌ను భారత్ మధుర జ్ఞాపకంగా మార్చుకుంది. శ్రీలంకతో జరిగిన ఈ చారిత్రక మ్యాచ్‌లో భారీ విజయం అందుకుంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో పెద్దగా అనుభవం లేని జట్టుతో బరిలోకి దిగిన టీమిండియా అన్ని విభాగాల్లో అదరగొట్టి లంకను జయించింది. యువ స్పిన్నర్ మానవ్ సుతార్ (6/55) ఖతర్నాక్ బౌలింగ్‌తో 165 పరుగుల తేడాతో ఆతిథ్య జట్టును చిత్తుగా ఓడించింది. 372 లక్ష్యంతో ఓవర్‌నైట్ స్కోరు 84/4తో ఐదో రోజు, బుధవారం ఛేదన కొనసాగించిన ఆతిథ్య జట్టు 77.4 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. సోనల్ దినుషా (84), కెప్టెన్ ధనంజయ డిసిల్వా (59) మాత్రమే పోరాడారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టిన సుతార్ లంక వెన్ను విరిచాడు. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో గిల్‌సేన 1-0 ఆధిక్యంలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ శతకం కొట్టిన దేవదత్ పడిక్కల్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు కొలంబోలో ఆదివారం మొదలవుతుంది.

**జడేజా బ్రేక్.. సుతార్ మ్యాజిక్**

తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన మానవ్ సుతార్, రెండో ఇన్నింగ్స్‌లో మరో 6 వికెట్లతో చెలరేగి ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. అఫ్గానిస్థాన్‌పై అరంగేట్ర టెస్టులోనూ ఐదు వికెట్ల హాల్ సాధించిన సుతార్‌కు ఇది వరుసగా రెండో ఐదు వికెట్ల ప్రదర్శన కావడం విశేషం. ఆఖరి రోజు ఉదయం లంక కెప్టెన్ ధనంజయ, తొలి ఇన్నింగ్స్ సెంచరీ వీరుడు దినూషా అద్భుత పోరాట పటిమ చూపెట్టారు. భారత బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కొంటూ ఐదో వికెట్‌కు 95 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి గిల్‌సేనకు సవాలు విసిరారు. అయితే డ్రింక్స్ బ్రేక్ తర్వాత జడేజా చురుకైన బౌలింగ్‌తో ధనంజయను ఔట్ చేసి ఈ జోడీని విడదీశాడు. జడేజా ఎక్స్‌ట్రా బౌన్స్‌తో వేసిన బంతికి లంక కెప్టెన్ షార్ట్ ఫైన్ లెగ్‌లో సుతార్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత వచ్చిన నిరోషన్ డిక్‌వెలా (10) ఎక్కువ సేపు క్రీజులో నిలువలేకపోయాడు.





పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లోకీపర్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఈ దశలో నువంతా (20) తోడుగా దినుషా 175/6తో లంకను లంచ్‌కు తీసుకెళ్లాడు. విరామం తర్వాత ఈ ఇద్దరూ రక్షణాత్మకంగా ఆడుతూ వర్షం పడేవరకు వికెట్ కాపాడుకోవాలని చూశారు. ఓ దశలో ఆ జట్టు 199/6తో నిలిచింది. అయితే సుతార్ మళ్లీ బౌలింగ్‌కు దిగడంతో మ్యాచ్ స్వరూపం పూర్తిగా మారిపోయింది. 76వ ఓవర్‌లో సుతార్ దినుషాతో పాటు ప్రభాత్ జయసూర్య (0), లహిరు కుమార (0)ను ఔట్ చేసి భారత్ విజయం ఖాయం చేశాడు. శతకం దిశగా సాగిన దినుషా లెగ్ స్టంప్‌పై పిచ్ అయిన బాల్‌ను వెంటాడి జురెల్‌కు క్యాచ్ ఇవ్వగా.. ప్రభాత్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. లాహిరు.. కీపర్ పంత్‌కు చిక్కాడు. తన తర్వాతి ఓవర్లోనే నువంతాను బౌల్డ్ చేసిన సుతార్ మ్యాచ్ ముగించడంతో భారత ఆటగాళ్ల సంబరాలు మొదలయ్యాయి. ఆట ముగిసిన సాధించిన కొన్ని నిమిషాలకే గాలె మైదానంలో వర్షం మొదలవడంతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఊపిరి పీల్చుకున్నాడు.ఎఆర్‌శీతీఎ


188/600 : ఇప్పటిదాకా ఆడిన 600 టెస్టుల్లో భారత్‌కు ఇది 188వ విజయం. అత్యధిక టెస్టు విజయాలు సాధించిన నాలుగో జట్టుగా నిలిచింది. భారత్ తన 300, 400, 500, 600వ టెస్టుల్లో గెలవడం విశేషం.

10/131 : శ్రీలంక గడ్డపై ఒక టెస్టు మ్యాచ్‌లో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదు చేసిన భారత బౌలర్‌గా సుతార్ నిలిచాడు. హర్భజన్, (2008), అశ్విన్ (2015) తర్వాత లంకలో పది వికెట్లు సాధించిన
మూడో బౌలర్‌గా, కెరీర్ రెండో టెస్టులోనే 10 వికెట్ల హాల్ సాధించిన నాలుగో బౌలర్‌గానూ నిలిచాడు.
మహ్మద్ నిస్సార్ తర్వాత తన మొదటి హోమ్, అవే టెస్టుల్లో ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన భారత రెండో బౌలర్ సుతార్.
శ్రీలంక గడ్డపై భారత్‌కు ఇది వరుసగా ఆరో టెస్టు విజయం.

సంక్షిప్త స్కోర్లు
భారత్ తొలి ఇన్నింగ్స్: 462; శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 284;
భారత్ రెండో ఇన్నింగ్స్: 193;
శ్రీలంక రెండో ఇన్నింగ్స్ (లక్ష్యం 372): 77.4 ఓవర్లలో 206 ఆలౌట్ (దినుషా 84, ధనంజయ 59, సుతార్ 6/55)

## స్పోర్ట్స్

# సింధు ముందుకు.. సేన్ ఇంటికి




న్యూఢిల్లీ: ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు, యువ సంచలనం ఆయుష్ శెట్టి ప్రిక్వార్టర్స్ చేరగా.. టైటిల్ ఫేవరెట్ లక్ష్య సేన్ రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో 9వ సీడ్ సింధు 21-16, 21-17తో కెనడాకు చెందిన వెన్ యు జాంగ్‌పై వరుస గేమ్స్‌లో విజయం సాధించింది. ప్రిక్వార్టర్స్‌లో తను చైనా స్టార్, మూడో సీడ్ వాంగ్ జి యితో అమీతుమీ తేల్చుకోనుంది. తొలిసారి ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ఆడుతున్న యువ షట్లర్ ఉన్నతి హుడా 21-11, 9-21, 21-23తో 12వ సీడ్ మిచెల్ లీ (కెనడా) చేతిలో పోరాడి ఓడిపోయింది. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో లక్ష్యకు అమెరికా షట్లర్ గారెట్ టాన్ షాకిచ్చాడు. 67 నిమిషాల పాటు సాగిన పోరులో లక్ష్య 21-19, 19-21, 17-21తో ఓటమి పాలయ్యాడు. ఇక పురుషుల డబుల్స్ రెండో రౌండ్‌లో గాయం కారణంగా ప్రత్యర్థులు వాకోవర్ ఇవ్వడంతో భారత స్టార్ జోడీ సాత్విక్- చిరాగ్ శెట్టి నేరుగా ప్రిక్వార్టర్స్‌లోకి అడుగుపెట్టింది. మరోమ్యాచ్‌లో హరిహరన్-ఎంఆర్ అర్జున్ 17-21, 14-21తో కాంగ్ మిన్ హ్యుక్ -- కీ డాంగ్ జూ (కొరియా) చేతిలో ఓడగా.. మిక్స్‌డ్ లో తనీషా క్రాస్టో -- ధ్రువ్ కపిల 21-11, 21-11తో లియాంగ్ చోంగ్-వెంగ్ చీ (మకావు)పై నెగ్గి ప్రిక్వార్టర్స్ చేరింది.

**మాధురీ జైన్ జగన్ గందరగోళం లో ప్రశాంతత నెలకొంది**




# శ్రీహరి వారసుడు.. ఈసారి భయపెట్టాలా థ్రిల్లర్ లుక్

రియల్ స్టార్ శ్రీహరి వారసుడు మేఘాంశ్ మరో డిఫరెంట్ కాన్సెప్ట్ తో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాడు. ఆ కొత్త సినిమా రీసెంట్ గానే మొదలైంది. 'ఆస్మాన్' అనే టైటిల్ కూడా ఫిక్స్ చేశారు. ఇక ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌ను లేటెస్ట్ గా శ్రీహరి జయంతి సందర్భంగా రిలీజ్ చేశారు. బ్లాక్ డ్రెస్‌లో చేతిలో పాత లాంతరు పట్టుకుని మేఘాంశ్ కనిపిస్తున్నాడు. లాంతరు చుట్టూ పగిలిపోతున్న గాజు, వెనుక చీకటి వాతావరణంతో లుక్‌ను రఫ్‌గా డిజైన్ చేశారు.మోషన్ పోస్టర్‌లో ఫైర్, పెద్ది చేయి లాంటి విజువల్స్ కూడా చూపించారు. కథను చెప్పకుండా జానర్ మీద మాత్రం చిన్న హింట్ ఇచ్చేలా మొత్తం పోస్టర్ ఉంది. మేఘాంశ్‌కు 'ఆస్మాన్' కీలకమైన సినిమా. 2019లో 'రాజ్‌దూత్'తో హీరోగా పరిచయమైన ఈ యువ హీరోకు ఆ తర్వాత పెద్ద గ్యాప్ వచ్చింది. ఇప్పుడు మళ్లీ లీడ్ రోల్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు.రెగ్యులర్ కథ కాకుండా థ్రిల్లర్ జానర్‌లో కొత్తగా ప్రయత్నించాలని ఫిక్స్ అయ్యాడు. 'ఆస్మాన్'ను డిఫరెంట్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిస్తున్నారు. సస్పెన్స్‌కు కూడా కథలో ఉంటుందని టీమ్ మొదటి నుంచే చెబుతోంది. ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్న లాంతరు, మోషన్ పోస్టర్‌లోని భారీ విజువల్స్ కూడా అదే మూడ్‌ను కొనసాగించాయి. అయితే మేఘాంశ్ పాత్ర ఏంటి, పురాణాలకు కథతో ఉన్న లింక్ ఏంటి అనే వివరాలను మాత్రం బయటపెట్టలేదు. ఈ సినిమాతో రామ్ నందన్ తెలుగు దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. రామ్ మైథాలజీ, ఫాంటసీ సినిమాల్లో తనదైన ముద్ర వేసిన కోడి రామకృష్ణ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా కూడా పని చేశాడు. ఇప్పుడు అదే అనుభవంతో తెలుగు ప్రేక్షకులకు 'ఆస్మాన్' తీసుకొస్తున్నాడు. శ్రీ క్లిన్‌కారా సెల్యులోయిడ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వెంకటేష్ కొండారు, శ్రీకాంత్ మన్నెం నిర్మాతలు.ప్రశాంత్ ఆర్ విహారి సంగీతం అందిస్తుండగా షోయబ్ అహ్మద్ కెమెరామెన్ గా వర్క్ చేస్తున్నారు. తెలుగు మాత్రమే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ, అరబిక్ భాషల్లోనూ సినిమాను తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేశారు. ఇక 'ఆస్మాన్'తో మాత్రం మేఘాంశ్ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడు. అందుకే ఫస్ట్ లుక్‌లోనూ గత సినిమాతో పోలిక లేకుండా కొత్త టోన్ ఎంచుకున్నారు. మరి అతని కెరీర్‌కు ఈ సినిమా ఎలాంటి సక్సెస్ ను ఇస్తుందో చూడాలి.




**అదితి మెరిసే చీర లుక్‌లో తలదాచుకుంది**



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com